తీన్మార్
తెలుగు దినపత్రిక

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం ఆయన. తెలంగాణ కోసం నెహ్రూతో సైతం ఢీకొనడానికి వెనుకాడనని ప్రాంతీయ అభిమాని. పదవీ త్యాగానికి వెన్నుచూపని త్యాగశీలి. చేయాలను కున్నది ఎన్ని అడ్డంకులెదురైనా చేసిన ధీశాలి. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి జైలుకు సైతం వెళ్ళిన పోరాట యోధుడు. 1950లోనే ఆయన తెలంగాణ వాదం వినిపించారు. నిజాం పాలన, ఆ తర్వాత మిలిటరీ గవర్నర్ పాలన, వెల్లోడి పాలనలో మహారాష్ట్రులదే పైచేయి ఉండడాన్ని ఆయన నిరసించారు. దీన్ని నిరసిస్తూ హైదరాబాద్‌లో ఒక బహిరంగ సభ కూడాపెట్టారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా బూర్గులను నిలిపి గెలిపించింది కూడా ఆయనే. ఆయనే కొండా వెంకట రంగారెడ్డి. ఆంధ్రప్రదేశ్ మంత్రి గా, ఉప ముఖ్యమంత్రిగా, ప్రముఖ న్యాయవాదిగా, పలు సంస్థల వ్యవస్థాపకుడుగా ఆయన బహుముఖ సేవలు అందించిన నేతగా చరిత్రలో నిలిచిపోయారు. కొండా వెంకట రంగారెడ్డి (డిసెంబరు 12, 1890 జులై 24, 1970)స్వాతంత్ర్య సమరయోధుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలితరం రాజకీయ నాయకులు. ఆయన పేరు మీదనే రంగారెడ్డి జిల్లాకు ఆ పేరు వచ్చింది. రంగారెడ్డి తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా మొయినాబాదు మండ లం, పెద్ద మంగళారం గ్రామంలో 1890, డిసెంబరు 12 న జన్మించారు. 1959 నుండి 1962 వరకు దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆయన ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. రంగారెడ్డి నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో కూడా మంత్రి పదవి నిర్వహించారు. ఆయన నైజాం శాసన సభలో, హైదరాబాదు రాష్ట్ర శాసన సభలోనూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభలో ప్రాతినిధ్యం వహించారు. 1936లో ఆయన శాసన సభకు ఎన్నిక కావడంతో ప్రజలకు సేవ చేసే అవకాశం కలిగింది. సభలో 24 శాసనాలను, కొన్ని సవరణలు ప్రవేశపెట్టారు. అందులో స్త్రీలకు వారసత్వపు హక్కు కలుగజేయడం, వర్ణాంతర వివాహం చేసుకుంటే వారి సంతానం సక్రమ సంతానమని నిరూపణ, బాల్య వివాహ వ్యవస్థ నిర్మూలన, అస్పృశ్యత నివారణ, జాగీర్ల రద్దు, ఉద్యోగాల నియామకానికి పబ్లిక్ సర్వీసు కమిషన్ ఏర్పాటును తన రెండేళ్ల పదవీ కాలంలో చేయగలిగారు. కెవి రంగారెడ్డి పూర్తి పేరు కొండా వెంకట రంగారెడ్డి. కెవి రంగారెడ్డి మనసు ఎప్పుడూ అనాదరణకు గురైన స్త్రీల దుర్గతి పైన, దళితుల, పేదల ఆర్థిక దుస్థితి పైన ఉండేది. దీన్ని ఎలాగైనా రూపు మాపాలని అనుకునేవారు. స్త్రీ తన భర్త చనిపోగానే ఎలాంటి ఆస్తి లేకుండా నిరాదరణకు గురయ్యేది. అలాగే నిమ్నజాతుల వారు కూడా నిరాదరణకు గురయ్యేవారు. జాగీరుదారులకు, పేద రైతులక మధ్య వివాదాలు వచ్చినపుడు పేదలపక్షాన నిలిచేవారు. పేదల పక్షాన ఉచితంగా వాదించేవారు. రంగారెడ్డి ఆంధ్ర మహాసభ కార్య క్రమాలలో చురుకుగా పాల్గొని మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో జరిగిన ఐదవ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. హైదరాబాద్‌లో అనేక సాంఘిక, సాంస్కృతిక సేవా సంస్థల ఆవిర్భావంలో ప్రధాన పాత్ర పోషించారు. 1940 వరకు జిల్లా కోర్టు, హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 1943లో జరిగిన ఏడవ ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించారు. అంతేకాదు సాహిత్యా భివృద్ధి కోసం 1943లో ఆవిర్భవించిన ఆంధ్ర సారస్వత పరిషత్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం, శ్రీవేమన భాషా నిలయం స్థాపనకు తోడ్పడ్డారు. హిందీ ప్రచార సభకు, గోలకొండ పత్రికకు, రయ్యత్ పత్రికకు చేయూత నందించారు.

నిజాం సంస్థానం భారత్‌లో విలీనం అయిన తర్వాత బూర్గుల మంత్రి వర్గంలో రెవెన్యూ, ఎక్సైజ్, కస్టమ్స్ శాఖలను నిర్వహించారు. నాటి ముఖ్యమంత్రి బూర్గులను ఏ కారణం లేకుండానే ముఖ్య మంత్రిగా రాజీనామా చేయాలని కోరినపుడు ఆ నిర్ణయాన్ని కెవి తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాకుండా మేం మళ్లీ బూర్గులనే సిఎంగా ఎన్నుకుంటే మీరేం చేస్తారని నిలదీసిన ధీరుడు. 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత కూడా నీలం సంజీవరెడ్డి మంత్రి వర్గంలో హోం శాఖ, రెవెన్యూ శాఖలను నిర్వహించారు. 1960లో నీలం సంజీవరెడ్డి అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెళ్లగా ఇక్కడ ముఖ్యమంత్రి పదవిని దామోదరం సంజీవయ్యను వరించింది. ఆయన కాలంలో రంగారెడ్డి ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పని చేసిన మర్రి చెన్నారెడ్డి ఆయన మేనల్లుడు. ఏనాడు ఏ విషయంలోనూ రాజీపడని మనస్తత్వం కొండాది. సంస్థానంలో మహారాష్ట్రులకు వ్యతిరేకంగా కాంగ్రెస్‌ను పెట్టినా, తెలంగాణ ప్రాంతం నుంచే ముఖ్యమంత్రిని ఎంపిక చేయించినా, విశాలాంధ్రకు వ్యతిరేకత వ్యక్తం చేసినా అన్నీ సదరు అదరక బెదరక చేసేవారు. చాలా వరకు పేదలకు ఉచితంగా పనులు చేసి పెట్టేవారు. విద్యార్థి దశలో తాను ఎదుర్కొన్న కష్టాలను పేద విద్యార్థు లెవరూ ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో రెడ్డి హాస్టల్ కట్టించారు. బాలుర పాఠశాల, ఆంధ్ర సరస్వతి, బాలికల పాఠశాల, రెడ్డి బాలికల హాస్టల్, ఆంధ్ర విద్యాలయం మొదలైన వాటిని కట్టించారు. 1970, జులై 24న రంగారెడ్డి మరణించారు. ఆయన స్మృత్యర్థం 1978, ఆగస్టు 15న హైదరాబాదు జిల్లాను విభజించి నూతనంగా ఏర్పడిన జిల్లాకు రంగారెడ్డి జిల్లా అని పేరుపెట్టారు.కెవి రంగారెడ్డి పూర్తి పేరు కొండా వెంకట రంగారెడ్డి. కెవి రంగారెడ్డి మనసు ఎప్పుడూ అనాదరణకు గురైన స్త్రీల దుర్గతి పైన, దళితుల, పేదల ఆర్థిక దుస్థితి పైన ఉండేది. దీన్ని ఎలాగైనా రూపు మాపాలని అనుకునేవారు. స్త్రీ తన భర్త చనిపోగానే ఎలాంటి ఆస్తి లేకుండా నిరాదరణకు గురయ్యేది. అలాగే నిమ్నజాతుల వారు కూడా నిరాదరణకు గురయ్యేవారు. జాగీరుదారులకు, పేద రైతులక మధ్య వివాదాలు వచ్చినపుడు పేదలపక్షాన నిలిచేవారు. పేదల పక్షాన ఉచితంగా వాదించేవారు.హైదరాబాద్‌లో అనేక సాంఘిక, సాంస్కృతిక సేవా సంస్థల ఆవిర్భావంలో ప్రధాన పాత్ర పోషించారు. కెవి రంగారెడ్డి పూర్తి పేరు కొండా వెంకట రంగారెడ్డి.

# బైక్ కి నిప్పంటించి దద్ధం చేసిన గుర్తు తెలియని దుండగులు

**- లక్ష్మాపురంలో గ్రామంలో ఘటన**
**- స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**
**- రంగంలోకి డాగ్ స్క్వాడ్ మరియు క్లూ టీమ్**

రామన్నపేట, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): గుర్తు తెలియని వ్యక్తులు బైక్ కి నిప్పంటించి దగ్ధం చేసిన ఘటన మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో చోటు చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బత్తుల కృష్ణ గౌడ్ కి సంబంధించిన బైక్ ను రోజువారీగా తన కార్యక్రమాలు ముగించుకొని





ఇంటి ముందు ఉంచారు. శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు దానికి నిప్పు పెట్టి పారిపోయారు. అర్ధరాత్రి సమయంలో మేలుకోవ రాగా ఏదో శబ్దం వినిపించి, బయట ప్రాంతంలో వెలుతురుగా కనిపించడం వల్ల బయటకు వెళ్లి చూడడంతో తన బైక్ కాలిపోతుండడంతో హుటా హుటిన కుటుంబ సభ్యులతో కలిసి నీళ్లతో మంటలు చల్లార్పడం వల్ల తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయంపై బత్తుల కృష్ణ స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటన ప్రదేశానికి చేరుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇంతటి అగత్యానికి పాల్పడిన వారిని కనిపెట్టేందుకు రంగంలోకి డాగ్ స్క్వాడ్ మరియు క్లూ టీమ్ వాళ్లు చేరుకొని ఆధారాలు సేకరణ కోసం గాలింపు చర్యలు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నారని, ఈ ఘటనకు కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఆరోగ్యశ్రీ సాయం పది లక్షలకు పెంపు హర్షనీయం

**- ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంతోపాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు లబ్దిని పది లక్షల రూపాయల వరకు పెంచడం హర్షనీయమని ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలోని



పేదలందరికీ వైద్య సాయం ఆరోగ్యశ్రీ బడ్జెట్ ను పెంచడం వలన పేద ప్రజలకు ఆరోగ్యం పట్ల భరోసా కలిగిందని ఆయన అన్నారు. మరో నాలుగు గ్యారెంటీ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అమలు పరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు అప్పుడే విమర్శలు చేయడం సరికాదని, వెటకారంగా, వ్యంగంగా మాట్లాడడం మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పిన మాటల కారడితో తాము చేసిన తప్పులను కూడా ఒప్పుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నారన్నారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే విద్యుత్ గ్రీవెన్స్

రామన్నపేట, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే కన్సూమర్ గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని సీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ పి.నాగేశ్వర్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో శనివారం సీజీ ఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసాల్ ఫోరం) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. వాటిని డిపార్ట్మెంట్ నియమ నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ ఇండిపెండెంట్ మెంబెర్స్ కే.వెంకట నరేశ్, ఆర్.రాజేశ్వరీ, డిఈ బి.విజయభాస్కర్ రెడ్డి, ఏడిఈ



సీహెచ్.నరేష్ కుమార్ రెడ్డి, ఏఈలు జే.నర్సింహ, వి.మచ్చెందెర్, ఏఓ పి.శ్రీనివాస్, సబ్ఇంజనీర్స్ జి.సత్యపాల్ రెడ్డి, బి.మత్స్యగిరి గౌడ్, లైన్ ఇన్స్పెక్టర్ జి.సోమేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో కనిపించని దరఖాస్తులు

**- అవస్థలు పడుతున్న ప్రజలు**
**- సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సమస్యల పరిష్కారం కోసం, కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులు కనిపించకుండా పోతున్నాయని, దీంతో దరఖాస్తుదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. శనివారం భువనగిరి తహసీల్దార్ కార్యాలయంలో సామాజిక కార్యకర్తలు పోచం సోమయ్య, చింత బాలయ్య లతో కలిసి దరఖాస్తుదారులతో మాట్లాడారు. విద్యార్థులు కుల, ఆదాయ సర్టిఫికెట్ లో కోసం పాఠశాల / కళాశాల తరగతులు వదులుకుని తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని వారన్నారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వహించిన అధికారుల నిర్లక్ష్యం కారణంగానే దరఖాస్తులు మిస్ అవుతున్న సంఘటనలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. దరఖాస్తులు మిస్ అవుతున్న విషయమై డిప్యూటీ తహశీల్దార్ మంజుల ను సంప్రదించగా, ఆమె నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని వారు తెలిపారు. దరఖాస్తులు మిస్ కావడం సహజమని, సర్టిఫికెట్లు కావాలంటే మరల దరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారని వారు తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి దరఖాస్తుదారుల పిటీషన్లు మిస్ కాకుండాచూడాలని, ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందులకు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్, జిల్లా కలెక్టర్‌లను వారు కోరారు.




# మహిళలు కుట్టు మిషిన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి





రామన్నపేట, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): మండలంలోని పల్లివాడ గ్రామంలో శనివారం నాక్ ఆధ్వర్యంలో 19 నుండి 35 సంవత్సరాలు నిండిన మహిళలకు వారి యొక్క జీవన ఉపాధి కోసం మరియు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా 90 రోజులపాటు ఉచిత కుట్టు మిషను శిక్షణలో భాగంగా గ్రామ సర్పంచ్ కడమంచి సంధ్యా స్వామి చేతుల మీదుగా మహిళలకు టిషర్స్, టైలర్ కు సంబంధించిన వివిధ వస్తువులతో పాటు స్టేషనరీలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన, ఇందులో భాగంగానే ఈ ఉచిత శిక్షణలో నమోదు చేసుకున్న సర్టిఫికెట్ పొందిన వారు తమ ఉపాధి మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు దండిగా అంజయ్య, వార్డు మెంబర్ ఉమారాణి, నాక్ సిజీస్ డెమో ఏనుగు నవ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం



భువనగిరి, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): రఘునాథపురం గ్రామ నివాసి గొలుసుల శ్రీనివాస్ కుమరుని వివాహం చెల్మెడ ఫంక్షన్ హాల్ రాజపెట్ లో జరిగిన వివాహం లో పాల్గొని వధూవరులను ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి చల్లురు చిన్న పోచయ్య, కటకం గణేష్, నేత బాతెం అశోక్, బతేమ్ విజయ్, గోలి కిరణ్, గౌరెంకల జహంగీర్, రవి, మర్క నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కొలేక దాడులు చేయడం సిగ్గుచేటు



**- కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజిరెడ్డి**

రామన్నపేట, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): రాజకీయంగా ఎదుర్కొలేక కాంగ్రెస్ నాయకుడు బత్తుల కృష్ణ బైక్ అర్ధరాత్రి పెట్రోల్ పోసి తగులబెట్టడం దుర్మార్గంమైన చర్య అని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకట్ రాజిరెడ్డి అన్నారు. బైక్ తగలబెట్టిన దుండగులను వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం బత్తుల కృష్ణను పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ ఫోరమ్ ల అధ్యక్షుడు గుత్తా నర్సిరెడ్డి, మాజీ సర్పంచి మధుబాబు, గోదాసు పృథ్విరాజ్, సాల్వేరు లింగం, విజయ్ భాస్కర్, నోముల ప్రవీణ్ కుమార్, బట్టే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల



రామన్నపేట, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బైకని స్వామి కూతురు వివాహం స్థానిక జెపి గార్డెన్లో జరిగిన వివాహ వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, బత్తుల కృష్ణ, మాదురి జ్యోతి, కడమంచి సంధ్య స్వామి, మేకల మల్లేశం, మేడి మల్లయ్య, చిల్లర కైలాసం, నాగులంచ నరేశ్, నాంపల్లి నర్సింహ్మ, మహేశ్, లింగస్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆహారం అందించేందుకు హిల్ అఫ్ హెూప్ సొసైటీ కి మద్దతు ఇవ్వండి




**- డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి**

జవహర్ నగర్, డిసెంబర్ 16(తీన్మార్ ప్రతినిధి): పేదలని ఆదుకోవడం లో వారికి నిత్యవసర వస్తువులను అందించినప్పుడు సామాజిక బాధ్యతగా భావిస్తానని ఆ సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సామాజిక స్పృహ కలిగి ఉండాలని పేదలకు, వెనుకబడిన వర్గాలకు చేయూతనివ్వాలని హిల్ కోప్ ఆఫ్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 28వ డివిజన్లో మదర్ తెరిస్సా కాలనీలో డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో హిల్ హెూప్ ఆఫ్ సొసైటీ సహకారంతో 50 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శివరాణి, క్రాంతి కిషోర్, పార్వతి, మీనా, కాలనీవాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు

**- నిర్వహించిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ**

**- ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి**





భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ ను వచ్చే నెల జనవరిలో నిర్వహిస్తున్న సందర్భంగా హైదరాబాదులో తార్నాక కేంద్రంగా గల ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు రామన్నపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేను ఈ



పాఠశాలలోనే ప్రాథమికొన్నత విద్యను అభ్యసించి ఈ సంస్థ డైరెక్టర్ స్థాయికి ఎదిగానని ఆనంద వ్యక్తం చేశారు. విద్యార్థులలో శాస్త్రీయ వైఖరిని పెంపొందించడానికి సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వారు ఇన్నోవేషన్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. నీటి వృధా నిర్వహణ, పంట పురుగుల నివారణ పద్ధతులు, మెగ్నీషియం బ్యాటరీ, పేపర్ హోల్డింగ్ మైక్రోస్కోప్లను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో మండల కేంద్రంలోని ఆయా పాఠశాలల నుండి సుమారుగా 200 పైగా విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శనలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సీనియర్ శాస్త్రవేత్తలు వత్సల రాణి, వెంకట మోహన్, డాక్టర్ కే.రాజేందర్ రెడ్డి, మండల విద్యాధికారి వి.శ్రీధర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ భరత్ కుమార్, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శేషాచారి, సుదర్శన్ రెడ్డి, జరేనా బేగం, విజయ, రాణి, సైదులు రెడ్డి, సేవసాదు, మండల నోడల్ ఆఫీసర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం లో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్**

ఖమ్మం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఈనెల 17 18 ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఈ సమావేశాలను విజయవంతం చేయాలని, జిల్లా అధ్యక్షులు సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ పిలుపునిచ్చారు. అలాగే ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక నిరంకుశ పాలన విద్యా వ్యతిరేక విధానాలను అనుసరించి పనిచేసినటువంటి ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలు విద్యార్థులు నిరుద్యోగులు తరిమికొట్టారని కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని విద్యావ్యవస్థని కాపాడే విధంగా పనిచేయాలని, ఆ విధంగా భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ చేసేటువంటి కార్యచరణ రూపొందించుకునే దానికోసం ఈ యొక్క సమావేశాలు జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశాలలో




ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా అధ్యక్షులు కామ్రేడ్ వీపి.సాను ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు. జిల్లాలో ఉన్నటువంటి విద్యార్థులు యువజనులు విద్యావేత్తలు ప్రముఖులు మేధావి లోకం అంతా ఈ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాజు పర్వీన్, సహాయ కార్యదర్శిలు సాయి, వీరేందర్, సరళ, జిల్లా నాయకులు షరీఫ, నవ్య, వెంకటేష్, రాగిణి, ఉమేష్, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 27వ జాతీయ యువజనోత్సవాలు ఏర్పాట్ల ప్రక్రియ ప్రారంభం

**- జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక-2024**

**- పాల్గొనే వారి నుండి దరఖాస్తులు ఆహ్వానం**

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): 27వ జాతీయ యువజనోత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక 21-12-2023వ తేదీన భువనగిరి ఖిల్లా, భువనగిరి నందు ఉదయం 9-30 గంటలకు నిర్వహించ బడును. ఈ పోటీలలో పాల్గొనదలచిన అభ్యర్థుల వయసు 15 సవంత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన కళాకారులను రాష్ట్ర స్థాయి లో పాల్గొనుటకు పంపించబడును. అక్కడ ఎంపిక చేసిన ఉత్తమ కళాకారులు జనవరి 12నుండి 16వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారు. జిల్లా స్థాయిలో ఈదిగువ తెలిపిన సామూహిక, వ్యక్తిగత ప్రదర్శనలలో పోటీలు నిర్వహించబడును.

**సామూహిక ప్రదర్శనలు:**

1. జానపద నృత్యము: (గ్రూప్ గా ఫ్లోక్ డ్యాన్స్): ఒక్కొక్క బృందంలో అందరూ కలిపి 10 మంది వరకు మాత్రమే అనుమతించ బడును. జానపద నృత్యాలు భారత సాంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి. ప్రదర్శనకు గరిష్ట కాల పరిమితి 15 నిమిషాలు మాత్రమే. గ్రూప్ లో మొత్తము మగవారు గాని, ఆడవారు గాని లేక కలిసి గాని ఉండవచ్చును. వాయిద్య పరికరాలు వారే తెచ్చుకొన వలేను. లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2. జానపద నృత్యము: (ఫ్లోక్ డ్యాన్స్ సోలో): ఒక్కొక్క బృందంలో అందరు కలిపి 5 మంది వరకు మాత్రమే అనుమంతించ బడును. జానపద నృత్యాలు భారత సాంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి. ప్రదర్శనకు గరిష్ట కాల పరిమితి 07 నిమిషాలు మాత్రమే గ్రూప్ లో మొత్తము మగవారు గాని ఆడవారు గాని లేక కలిసి గాని ఉండవచ్చును. వాయిద్య పరికరాలు వారే తేచ్చుకొనవలెను. లైవ్ ప్రదర్శన చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

3. జానపద గేయాలు: ( గ్రూప్ గా ఫ్లోక్ సాంగ్): ఒక్కొక్క బృందంలో అందరు కలిపి 10 మంది వరకు మాత్రమే అనుమతించ బడును. జానపద గేయాలు భారత సాంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి. సినిమా పాటలు అనుమతించ బడవు. ప్రదర్శనకు గరిష్ట కాల పరిమితి 7 నిమిషాలు మాత్రమే గ్రూప్ లో మొత్తం మగవారు గాని, ఆడవారు గాని లేక కలిసి గాని ఉండవచ్చును.

4. జానపద గేయాలు: (ఫ్లాక్ సాంగ్ సోలో): ఒక్కొక్క బృందంలో అందరు కలిపి 05 మంది వరకు మాత్రమే అనుమంతించ బడును. జానపద గేయాలు భారత సాంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి. సినిమా పాటలు అనుమతించ బడవు. ప్రదర్శనకు గరిష్ట కాల పరిమితి 07 నిమిషాలు మాత్రమే గ్రూప్ లో మొత్తమ మగవారు గాని ఆడవారు గాని లేక కలిసి గాని ఉండవచ్చును.

**వ్యక్తిగత ప్రదర్శనలు:**

5. వ్యాస రచన పోటీ: (స్టోరీ రాయడం): ఎంపిక చేసిన అంశం పై ఇంగ్లీష్ లో 60 నిమిషాలు వ్రాయ వలసి ఉంటుంది. ఒక్కసారి ఎంపిక చేసిన అంశమును మార్చుటకు వీలు కాదు.

6. పోస్టర్ మేకింగ్:( పెయింటింగ్): పెయింటింగ్ చేయుటకు గరిష్ట కాల పరిమితి 90 నిమిషాలలో ఏ3 సైజు పేపర్ మీద మాత్రమే వేయవలెను. పేపర్ మరియు పెయింటింగ్ సామగ్రి తమ వెంట తెచ్చుకొనవలెను.

7. వకృత్వ పోటీ ( డిక్లమేషన్) : అభ్యర్థులు లాటరీ ద్వారా ఎంపిక చేసిన అంశం పై ఇంగ్లీష్ లో 3నిమిషాలలో మాట్లాడవలసి ఉంటుంది. ఒక్కసారి ఎంపిక చేసిన అంశమును మార్చుటకు వీలు కాదు.

8. ఫోటో గ్రఫీ: దీనిలో పాల్గొనే వారు రెండు ఫోటో గ్రాఫ్స్ ఈక్రింద తెలిపిన అంశాల్లో మొబైల్ లేదా కెమెరాతో పాటు ప్రింట్ కూడా తీసుకోని రావలెను. ఫోటో 1ఎంబి కి తక్కువ కాకుండా 2 ఎంబి కి ఎక్కువ కాకుండా ఉండవలెను.

ప్రగతిశీల భారత్ ఆత్మ నిర్భర్ భారత్ యోగా/ క్రీడలు
ఫిట్ నెస్ కోసం శారీరిక శ్రమ పకృతి దృశ్యం

గమనిక: కళాకారుల ఎంపిక విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం.

పైన తెలిపిన ప్రదర్శనలలో పాల్గొనదలచిన అర్హత మరియు ఆసక్తి కలిగిన యువతి యువకులు తేదీ 20-12-2023 లోపు వారి పేరు, వయసు. పుట్టిన తేదీ, ఆదార్, అడ్రస్, ఫోన్ నెంబర్, ప్రదర్శన పేరు మొదలగు వివరములతో ఈ-మెయిల్ అడ్రస్ కు dysoyadadri@gmail.com గాని లేదా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కార్యాలయము, ఏస్4, 2వ అంతస్తు జిల్లా కలెక్టర్ కార్యలయము, రాయగిరి, భువనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయమునకు స్వయంగా వచ్చి గాని నమోదు చేపించు కొనగలరు. మిగిలిన వివరముల కొరకు 8309992451 / 8374333378 నందు సంప్రందించగలరని భువనగిరి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కె. దనంజనేయులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మంత్రి పొంగులేటికి అభినందనల వెల్లువ

**- వరుసగా రాజదానికి క్యూ కడుతున్న కాంగ్రెస్ నాయకులు**

పాలేరు ప్రతినిధి, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మంత్రికి శుభాకాంక్షలు తెలపడానికి వరుసగా రాజదానికి క్యూ కడుతున్నారు. శనివారం కూసుమంచి మండలం నుండి ఎర్రగడ్డతండా సర్పంచ్ జర్పుల అనసూయ శ్రీనివాస్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో మంత్రిగా ప్రజల మన్ననలను పొందాలని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే పాలేరు నియోజకవర్గాన్ని అన్ని



విధాలుగా అభివృద్ధి పదంలో నడుపుతారని ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**- ఆటల పోటీలు ప్రారంభం**



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్పోర్ట్స్ మీట్ లో భాగంగా ఈరోజు శనివారం నాడు 10 నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు (బాలురు ం బాలికలు), మరియు 17 నుండి 35 సంవత్సరముల పైబడిన స్త్రీ, పురుష దివ్యాంగులకు రన్నింగ్, చెస్, క్యారమ్స్, షాట్పుట్ మొదలైన ఆటల పోటీలను జిల్లా మహిళ శిశు దివ్యంగుల, వయోవృద్ధుల



సంక్షేమ అధికారి అన్నపూర్ణ ఆధ్వర్యంలో భువనగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల క్రీడా ఉదయం 10:30 గంటలకు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జి. అన్నపూర్ణ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ వైకల్యం గల వ్యక్తులు క్రీడలలో పాల్గొనే హక్కును గుర్తించి దివ్యాంగులకు క్రీడా ప్రోత్సాహం,




అభివృద్ధి కొరకు ప్రభుత్వం నిర్వహిస్తుంది. వైకల్యం కల వ్యక్తులందరిలో దాగివున్న ప్రతిభను సామర్థ్యాన్ని వెలికితీయుట కొరకు క్రీడలు సహకరిస్తాయి. వైకల్యం గల వ్యక్తులకు వారి వారి వైకల్యాన్ని బట్టి క్రీడలను నిర్వహించామని తెలిపినారు. ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల మానసిక దారుఢ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్వరాజ్యం రేఖల (సిడిపిఓ) భువనగిరి, కార్యాలయ సూపర్డెంట్ జి.శశికళ, కార్యాలయం 12 మంది పిఈటి లు, దివ్యాంగ సంఘాల వారు, దివ్యాంగ కమిటీ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ అధికారుల దాడులు అక్రమ నిర్మాణాల కూల్చివేత





ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 16 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మెట్ మండలం, గౌరెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 206, 238 లో దోటి నర్సింహా యాదవ్, లెక్కల లలిత భర్త కృష్ణ రెడ్డి జి ఓ నంబర్ 59 లో దరఖాస్తు చేసుకోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్నారని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిఎస్పి పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్ కలెక్టర్ కి ఫిర్యాదు చెయ్యడం తో శనివారం రోజు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్బంగా బిఎస్పి పార్టీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జి గ్యార మల్లేష్ మట్లాడుతూ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ భూములను కబ్జా చేసుకునీ అక్రమ నిర్మాణాలను కుల్చకపోవడంతో కబ్జాదారులు దీనిని ఆసరాగా తీసుకుని కరెంట్ మీటర్లు పొందారు అని, అట్టి విషయమై కలెక్టర్ కి ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేసుకున్న రూమ్ లను కూల్చివేసి వారిపై క్రిమినల్ కేసులు వెంటనే నమోదు చేయాలని ఫిర్యాదు చేసామన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు అని అబ్దుల్లాపూర్ మెట్ మండలం తహాశీల్దార్ రవీందర్ దత్తు అన్నారు. కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోనీ క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు గ్యార మల్లేష్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్షులు చిత్రం కృష్ణ, చెంచల ధన్ రాజ్, చెంచల చిరంజీవి, బంగారి మైసయ్య, తధితరులు పాల్గోన్నారు.

# ఈ నెల 30 జాతీయ లోక్ అదాలత్

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ. జయరాజు డిసెంబర్ 30వ తేదిన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై జిల్లాలోని న్యాయమూర్తులు, పోలీసు, జిల్లా పరిపాలన యంత్రాంగం మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్ష సమావేశాన్ని మరియు భూ సేకరణ కేసుల పరిష్కారానికై జాయింట్ కలెక్టర్ ఎ. భాస్కర్ రావుతో ప్రత్యేక సమావేశాన్ని ఈరోజు నిర్వహించారు. ఈ కార్యాక్రమములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికై తరుచుగా సమీక్ష సమావేశా లను నిర్వహిస్తున్నట్లు, కేసుల పరిష్కారానికి ప్రజలకు తగు సమాచారం ఇచ్చి వారి కేసులును పరిష్కరించుకొనే విదంగా కృషి చేస్తున్నట్లు, దీనికై ఇప్పటికే అన్ని కోర్టు ప్రాంగణాలలో ప్రి సిట్టింగ్స్ ఏర్పాటు చేసామని తెలిపి న్యాయవాదులు, పోలీసు, ఎపిపిలు, జిల్లా యంత్రాంగం అందరు బాగస్వాములై రాజీ పడతగు కేసులు పరిష్కరిస్తే తద్వారా కక్షిదారులు నేర ప్రవృత్తిలో మార్పు చెంది సమాజ శ్రేయ్యసుకు దోహద పడటమేకాక నేర స్థాయి ఎక్కువఉన్న కేసులకు అధిక ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపి పోలీసు మరియు పిపి లకు తగు సూచనలు చేసారు.దాదాపు మొత్తంగా 4700 కేసులను గుర్తించి వాటిని పరిషరించే విదంగా అన్ని విధాల కృషి చేస్తున్నట్లు, బ్యాంకులు, బిఎస్ఎన్ల్ సంస్థలు ప్రి లిటిగెషనుల ద్వారా పరిష్కరించుకోవటాని కి



ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఈ ప్రత్యేక సమావేశములో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఎ.భాస్కర్ రావుకు కోర్టులో పెండింగులో ఉన్న భూ సేకరణ వివాదాలను దాదాపు 12 కేసులును పరిష్కారానికై గుర్తించినట్లు, జాతీయ లోక్ ఆదాలత్ లో ఇట్టి కేసులును పరిష్కరించటానికకై తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపి తగు సూచనలు చేసారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ జి. కవిత, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రోహిబిషన్ & ఎక్స్ యిజ్ సూపరింటెండెంట్ కె.నవీన్ కుమార్, భువనగిరి ఎసిపి వెంకట్ రెడ్డి, ఆలేరు ఎపిపిఒ పద్మజ, రామన్నపేట ఎపిపిఒ ఖాజా నిజాముద్దీన్, చౌటుప్పల్ ఎపిపిఒ అవినాష్, ట్రాఫిక్ సిఐ మధుసూదన్, ఇన్స్పెక్టర్ మల్లయ్య, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్.జైపాల్, జి.శంకర్ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రామన్నపేట, ఆలేరు, చౌటుప్పల్ న్యాయమూర్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డులకు రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు



హైదరాబాద్, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): తెలంగాణలో కొలువుదీరిన కొత్త సర్కార్ పెండిగ్‌లో ఉన్న పనులపై దృష్టి సారించింది. ఈక్రమంలోనే ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీ అంశంపై కూడా రేవంత్ సర్కార్ కసరత్తు ప్రారంభించింది. కొత్త రేషన్ కార్డుల కోసం త్వరలోనే అప్లికేషన్లు స్వీక రించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం విధివిధానాలు కూడా రూపొందించే పనిని ప్రారంభించింది. అయితే సచివాలయంలో పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో నీటి పారుదల, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులపై కూడా అధికారులతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని నెలలుగా రేషన్ తీసుకోలేని కార్డులను ఉంచాలా తీసేయాలా అనే అంశంపై కూడా అధికారులతో చర్చించారు. అసలైన అర్హులకే కార్డు లుండేలా చర్యలు తీసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. మరోవైపు కొత్త కార్డులకు ఎవరు అర్హులనే దానిపై కొనసాగుతున్న ఇంకా లోతుగా చర్చలు జరుప నున్నట్టు తెలుస్తోంది. సంక్షేమ పథకాలకు, రేషన్ కార్డులకు అనుసంధానం లేకుండా ఉండేలా చర్యలు తీసుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు అనుసంధానిస్తే కార్డుల సంఖ్య పెరిగే అవకాశం ఉందనే ఆలో చనలో ప్రభుత్వం ఉంది. అయితే కొత్త కార్డుల జారీకి ఆదాయ పరిమితి ఎంత విధించాలనే దానిపై ఈ వారంలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. కొత్త రేషన్ కార్డులు గత 9 ఏళ్లుగా జారీ కాకపోవటంతో ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టెలివిజన్ బహుకరణ



నేరేడుచర్ల, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండలం, పెంచికల్ దిన్నె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు హైదరాబాద్లో స్థిరపడిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి తక్కిలపాటి రవీంద్రనాథ్ ఠాగూర్ తన భార్య అయిన తక్కిలపాటి ప్రమీలారాణి జ్ఞాపకార్థం 30 వేల ఖరీదు చేసే స్మార్ట్ టీవీ ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ అనిల్ కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎల్.శ్రీనివాసరావు, అరబండి రామచంద్రయ్య, కనకదుర్గ ట్రస్ట్ చైర్మన్ వల్లంశట్ల లచ్చయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ వల్లంశట్ల నరసింహారావు, గ్రామ పెద్దలు సుంకర శ్రీరామ్మూర్తి, వల్లంశట్ల కోటేశ్వరరావు, వల్లంశట్ల భుజంగరావు, వేణు, ఎస్ఎంసి చైర్మన్ యం.సావిత్రి, ఉపాధ్యాయులు వీర్య, శ్యాం ప్రసాద్, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య ను రాజపేట సిపిఐ నేతలు



రాజపేట, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య ను శనివారం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముద్దుబిడ్డ ఐలన్న కి ప్రభుత్వ విప్పు రావడం శుభపరిణామమని రాజపేట సిపిఐ పార్టీ బృందం మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో సత్కరించారు. అనంతరం చిగుళ్ల లింగం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధితో మార్పు జరగనున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూల పోచయ్య, అసిస్టెంట్ సెక్రటరీ ఎంజాయ్ హేమలత ఆదినారాయణ, ఒగ్గు కనకయ్య, మూల హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ధేశించిన ప్రాంతాల్లో తక్షణమే
# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



మెదక్, : జిల్లాలో నిర్దేశించిన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రమేషతో కలిసి సంబంధిత అధికారులు, తహసీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతుల్లో ధైర్యం కల్పించేందుకు తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా ధాన్యం కొట్టుకుపోయిందా అని మెదక్, హవేళిఘనపూర్, పాపన్నపేట, రామాయంపేట తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. తడిసిన ధాన్యం ఉంటే ఆరబెట్టుకొని కేంద్రాలకు తీసుకురావాలని, మిల్లులలో కటింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రతీ కేంద్రంలో టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తేమను కొలిచే యంత్రాలు, కాంటాలు అవసరం మేరకు ఉండేలా చూసుకోవాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 104 కేంద్రాలు ఏర్పాటు చేసి 129 మంది రైతుల నుంచి 1,051 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డీసవో శ్రీనివాస్, డీఆర్డీవో అడిషనల్ పీడీ భీమయ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఆశాకుమారి, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, ఆర్డీవో సాయిరామ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో గడ, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద చేపట్టిన వివిధ రకాల పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. తూప్రాన్ అతిథి గృహంలో గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డితో కలిసి తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో గడ, ఎస్‌డీఎఫ్ కింద చేపట్టి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ.. సీఎం నియోజకవర్గంలోని ఈ మండలాల్లో ప్రగతి ముగింపు దశలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని, ఇంకా ప్రారంభించని పనులకు టెండర్లు ఆహ్వానించి వెంటనే పనులు మొదలు పెట్టి పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామసభల్లో తీర్మానాలతో సర్పంచు ఆధ్వర్యంలో పనులు చేపట్టేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో 2014 నుంచి వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరైన గడ, ఎస్‌డీఎఫ్ నిధులు, వాటితో పూర్తయిన పనులు, కొనసాగుతున్న, ఇంకా ప్రారంభించని పనులకు సంబంధించిన వివరాలను కలెక్టర్ వివరించారు. చివరిదశలో ఉన్న పనులు, రూ. 10లక్షల లోపు పనులను మే 5నాటికి పూర్తయ్యేలా చూడాలని, మరికొన్ని పనులు జూన్ 15 నాటికి పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. తూప్రాన్ పట్టణంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్లలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు కలెక్టర్ ఆదేశించారు. మనోహరాబాద్‌లో నిర్మిస్తున్న పీహెచ్‌సీ కేంద్రాన్ని జూన్ 2నాటికి సిద్ధం చేయాలని సూచించారు. సీఎస్ఆర్ నిధుల సమీకరణకు కృషి చేయాలని జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తికి తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకటశైలేష్, పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, ఆర్డీవో శ్యాంప్రకాశ్, మిషన్ భగీరథ ఈఈ కమలాకర్, మున్సిపల్ కమిషనర్ మోహన్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఈఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# చెరువు గట్టుకు శ్మశానం మట్టి



కాళ్ళ, : మంచినీరు చెరువు గట్టు బలోపేతానికి శ్మశాన వాటికలో మట్టిని వాడటంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. కాళ్ళ మండలం పెదఅమిరం గ్రామ పంచాయతీ పరిధిలోని మంచినీటి చెరువుని (అబ్బాయి చెరువు) ఇటీవల పూర్తిస్థాయిలో నింపేందుకు చర్యలు చేపట్టారు. దీనికి ఒకపక్క గట్టు బలహీనంగా ఉండ టంతో దాన్ని పటిష్ట పరిచేందుకు పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది. ఇదంతా బాగానే ఉన్నా గట్టు పటిష్టానికి శ్మశాన వాటికలోని మట్టి తీసుకురావడంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ఓ ప్రాంత ప్రజలకు ఇదే నీటిని తాగునీటిగా ఉపయోగిస్తున్నారు. శ్మశాన వాటికలో కళేబరాలు పూడ్చి ఉన్న మట్టి కలుషితమైందని, ఈ మట్టిని ఎలా తెచ్చి పూడుస్తారంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం నల్లరేగడి మట్టి అందుబాటులో ఉన్నా దాన్ని ఉపయోగించుకోకుండా అధికార పార్టీలో ఉన్నామన్న అహంకారంతో కాసులకు కక్కుర్తిపడి పాలకవర్గం ఇటు వంటి చర్యలకు పాల్పడిందంటూ మాజీ సర్పంచ్ భర్త ఇల్లా హరిరామకృష్ణ గ్రామానికి చెందిన పడవల మార్క్ జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న పాలకవర్గం, సిబ్బంది ఈ పనులను నిలిపివేసి మరో ఘనకార్యానికి ఒడిగట్టారని విమర్శించారు.గ్రామంలో కోనేరు చెరువు ప్రాంతంలో గతంలో ఫిల్టర్ బెడ్స్ నిర్మాణానికి సుమారు రూ.4 లక్షలతో పూడ్చిన మట్టిని ఈ చెరువు గట్టు పటిష్టపరచడానికి ఎటువంటి తీర్మానం,అనుమతులు లేకుండా పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతోందంటూ ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

# నిషేధిత జాబితాలో పట్టాభూములు



సంగారెడ్డి : పట్టా భూములు కొనుగోలు చేసి మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేయగా సదరు స్థలం నిషేధిత జాబితాలో ఉందంటూ సంగారెడ్డి జిల్లాలోని రెవెన్యూ అధికారులు కాలయాపన చేస్తున్నారు. ఒక సర్వేనెంబర్ సబ్‌డివిజన్‌పై కోర్టులో కేసు ఉంటే మొత్తం సర్వేనెంబర్‌నే నిషేధిత జాబితాలో చేర్చారు. కోర్టులో కేసు తేలినా ఎలాంటి వివాదం లేని తమ వ్యవసాయ భూమిని ఆరు నెలలుగా మ్యూటేషన్ చేయకుండా కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఉంచారని బాధిత రైతులు మల్లికార్జునరావు, మంజునాథరెడ్డి ఆవేదన చెందారు సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివానగర్‌లో సర్వే నెంబర్ 19, ఆలో గల 5 ఎకరాల 20 గుంటల వ్యవసాయ భూమిని రైతులు మల్లికార్జునరావు, మంజునాథరెడ్డి కొనుగోలు చేశారు. ఇదే సర్వేనెంబర్ సబ్ డివిజన్‌లో గల 6 ఎకరాల 28 గుంటల భూమిపై యజమానుల కుటుంబంలో వివాదాలు తలెత్తడంతో వ్యవహారం కాస్త సివిల్ కోర్టు వరకు వెళ్లింది. దీంతో ఆ సబ్ డివిజన్‌కు మాత్రమే కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. కానీ రెవెన్యూ శాఖ అధికారులు మొత్తం సర్వే నెంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చారు. తాము కొనుగోలు చేసిన భూమికి కోర్టులో కేసుకు ఎలాంటి సంబంధం లేదని బాధితులు తెలిపారు. కాగా కోర్టులో కేసు కూడా పరిష్కారం కాగా ఎలాంటి స్టే కూడా లేదన్నారు. దీంతో సెప్టెంబరులో నిషేధిత జాబితా నుంచి తొలగించమని మీ సేవ ద్వారా దరఖాస్తు చేశామని బాధితులు తెలిపారు. తహసీల్దార్ కూడా జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించారన్నారు. అదేవిధంగా సీసీఎల్ఏ నుంచి కూడా సబ్‌డివిజన్‌లో సమస్యలు లేని భూములను పరిష్కరించాలని 2022 నవంబరు 3న సర్క్యులర్ కూడా ఇచ్చారని తెలిపారు. పట్టా భూములను నిషేధిత జాబితాలో చేర్చటం రెవెన్యూ శాఖ తప్పిదమని.. కానీ రెవెన్యూ అధికారులు చేసిన నిర్వాకానికి తాముశిక్ష అనుభవిస్తున్నామని బాధితులు వాపోయారు. ఆరు నెలలుగా సమస్య పరిష్కారం కోసం నిరీక్షిస్తున్నామని, వెంటనే జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని వారు కోరారు. ఇంకా జాప్యం చేసి ఇబ్బందులకు గురి చేస్తే తమకు ఇక ఆత్మహత్యలే శరణ్యమని మల్లికార్జునరావు, మంజునాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# మాయమవుతున్న పోలవరం కుడికాల్వ గట్టు



పోలవరం: పోలవరం కుడికాల్వ గట్టు రోజురోజుకు తరిగిపోతోంది. గోరంత అనుమతి తీసుకుని కొండంతా తవ్వేస్తున్నారు. వందలాది టిప్పర్లతో మట్టిని తరలిం చేస్తున్నారు. పోలవరం కుడికాల్వ మట్టి, అక్రమ తవ్వకందారులకు కాసులు కురిపిస్తోంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని, అడ్డొచ్చిన అధికారులను నయానో, భయానో బతిమాలో, భయ పెట్టో మట్టిని తరలిస్తున్నారు. తరుగుతున్న గట్టుతో భవిష్యత్‌లో జరిగే ప్రమాదాలపై సమీప గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలవరం కుడికాల్వ తవ్వకం ప్రారంభం నాటినుంచి మట్టి అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారింది. ప్రభుత్వం మారినా, మనుషులు మారారు తప్ప మట్టి తవ్వకాలు ఏ మాత్రం తగ్గలేదు సరికదా మరింత ఎక్కువైంది. దీంతో కుడికాల్వ గట్టు నేడు కుచించు కుపోయింది. ముందూరు, కొప్పులవారిగూడెం, లక్ష్మీపురం, గార్లమడుగు, కవ్వగుంట, వంగూరు, జానంపేట, బి.సింగవరం, అంకన్నగూడెం, కొప్పాక, పెదకడిమి, భోగాపురం మీదుగా దాదాపు 22 కిలోమీటర్ల మేర పోలవరం కుడికాల్వ వెళ్లింది. అన్నిచోట్లా కాల్వ గట్టును చాలావరకు తవ్వేశారు. ప్రతి గ్రామంలోనూ మట్టి అక్రమ తవ్వకందారుల చేతుల్లో గట్టు కరిగిపోయింది. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకుని కొంతమంది, అనుమతులు ఉన్నాయని చెప్పి మరికొంతమంది అడ్డంగా తవ్వేస్తున్నారు. ఇంకొందరైతే అధికారంలో ఉన్నాం. మాకేంటి అనుమతులు అంటూ అడ్డొచ్చిన వారిపై జులుం చెలా యిస్తూ మట్టిని అమ్మేస్తున్నారు. అనుమ తులు ఉన్నాయని చెప్తున్న కొంతమంది రాత్రి, పగలు తేడా లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ సమయంలో కొన్ని చోట్ల ప్రతిపక్ష నాయకులు అడ్డుకుంటే ఆ సమయంలో అధికారులు తూతూ మంత్రంగా జరిమానా వేసి, వాహనాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా పట్టించుకోవాల్సి అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్‌లో పోలవరం కుడికాల్వ గట్టు ఎక్కడా.. అని ప్రశ్నించుకోవాల్సిన దుస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కొన్నిచోట్ల గట్లు పూర్తిగా మాయమవ్వ డంతో భవిష్యత్‌లో నీటి ప్రవాహ ఉధృతికి గట్టు తెగితే దిగువ ప్రాంతంలోని గ్రామాల పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకుని మట్టి అక్రమ తవ్వకాలను నియంత్రించాలని కోరుతున్నారు.

# ఎంపీ, ఎమ్మెల్యే వికారాబాద్‌కు చేసింది ఏమీలేదు -బీజేపీ



వికారాబాద్, : చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వికారాబాద్ ప్రాంతానికి చేసింది ఏమీలేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సదానందారెడ్డి ఆరోపించారు. మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశే ఖర్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎన్నో హామీలు ఇచ్చి ఏఒక్కటీ అమలు చేయలేద న్నారు. వికారాబాద్ జిల్లా 80శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉందని రెవెన్యూ లేని అస్తవ్యస్తమైన జిల్లాను ఏర్పాటు చేశారని మండిపడ్డారు. 33జిల్లాలో వికారాబాద్ జిల్లాకు జరిగిన నష్టం ఏజిల్లాకు జరగలేదన్నారు. జూరాల నుంచి నీటిని తేవాలని నిర్ణయించి ఆ తరువాత శ్రీశైలానికి వెళ్లి 9ఏళ్లు అవుతున్నా జిల్లాకు చుక్కనీరు తీసుకురాలేకపోయారని తెలిపారు. ఎంపీ రంజిత్‌రెడ్డి నీళ్లు వస్తాయని గాలిమాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు జాతీయ రహదారికి గతంలోనే నిధులు వచ్చాయని, భూ సేకరణ జరుగక వెనక్కి పోయాయని గతంలో చెప్పిన ఎంపీ ఇప్పుడు నిధులు తెచ్చానని చెబుతున్నా రన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తాండూరులో రూర్బన్ పథకం ద్వారా జినుగుర్తి వద్ద స్కిల్ డెవలప్‌మెంట్ భవనం నిర్మించిందని అయినా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన 40శాతం నిధులు అందించక ఆ పనులు అక్కడే ఆగిపోయాయని తెలిపారు. నాగారం వద్ద చెరువు నిర్మాణ పనులు, యాలాల్ వద్ద శివసాగర్ చెరువు చేపడుతామని చెప్పిన ఇప్పటికీ మాట నిలుపుకోలేక పోయిందన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చిన ట్రాక్టర్లు కూడా కేంద్ర ప్రభుత్వానివేనని గుర్తించాలన్నారు. వికారాబాద్ అనంతగిరి శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ అభివృద్ధికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రూ.100కోట్లు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నారని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ సైతం రాశారని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేకు ప్రతిపాదనలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం వాత్సల్యా, ఆయూష్మాన్ భారత్ పథకాలను తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.

# గిరిజనం గోడు వినే వారే కరువు

బుట్టాయగూడెం: గిరిజనుల అభివృద్ధే ప్రధాన అజెండాగా అర్ధ శతాబ్దం క్రితం నిర్మించిన కేఆర్‌పురం ఐటీడీఏకు ఇన్‌చార్జిల పాలన ఇంకెంత కాల మంటూ గిరిజనులు తీవ్ర ఆగ్రహావేశాలను వ్యక్తం చేస్తు న్నారు. నెల లుగా కాలంగా కార్యాలయం చుట్టూ తిరగడం తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ ఆదివాసీ లు గగ్గోలు పెడుతున్నారు. అడపాదడపా ఇన్‌చార్జిలు వచ్చిపోతు న్నా వినతులు తీసుకోవడమేకాని పరిష్కారా లు శూన్యమని వాపోతున్నారు. రెగ్యులర్ ఐఏఎస్‌ను పీవోగా నియమించాలన్న విజ్ఞప్తిని గాలికి వదిలేశారు. ఇప్పటికే రెగ్యులర్ పీవో లేక ఏడు నెలలు దాటింది. ఇదే అంశాన్ని ఇటీవల జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే బాలరాజు ప్రస్తావించి పీవోను నియమించాలంటూ కోరడం గమనార్హం. ఒకప్పుడు గిరిజనుల అభివృద్ధిలో గీటు రాయిగా నిలిచిన ఐటీడీఏ నేడు పెద్దదిక్కులేక వెలవెలబోతోంది.

నెలలు తరబడి ఇన్‌చార్జిల పాలనలో మగ్గిపోతోంది. నెలలు గడుస్తున్నా కొద్ది ఇన్‌చార్జ్‌లు మారుతున్నారే తప్పా రెగ్యులర్ అధికారి మాటే లేదు. ఏడు ఏజెన్సీ మండలాలతో పాటు మైదాన ప్రాంతంలోని లక్షలాది మంది గిరిజనులకు ఏ అభివృద్ధి పథకం కావాలన్నా, సమ స్యలు పరిష్కరించబడాలన్నా గిరిజనులు ఇక్కడే దరఖాస్తులు సమర్పిం చాలి. కొన్ని సంవత్సరాలుగా అధికారులు లేక పేరుకే ఐటీడీఏ అన్నట్టుగా మారింది. ప్రస్తుతం ఇక్కడ కీలక పోస్టులైన పీవో, డీడీ, మేనే జర్, డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ మరికొన్ని పోస్టుల్లో ఇన్‌చార్జీలే కొనసాగుతున్నారు. చాలాకాలం తర్వాత ఐటీడీఏ కు రెగ్యులర్ పీవోగా ప్రభుత్వం శ్రీనుకు మార్‌ను నియమిం చినా అనతి కాలంలోనే ఆయన 2022 అక్టోబరులో చింతూరు ఐటీడీ ఏకు బదిలీ అయ్యారు. ఇంతవరకు రెగ్యులర్ పీవో రాలేదు. ఏజెన్సీలో మంచినీరు, రోడ్లు, మౌలిక సదుపాయాలు, వాగులు, వంతెనలు, సంక్షేమ పథకాలు అమలు, విద్య, వైద్యం అనేకరకాల సమస్యలు ఉన్నా పరిష్కారానికి నోచుకోవడంలేదని గిరిజనులు వాపోతున్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో అనేకమంది నిర్వాసితులుగా మారారు. వీరంతా పునరావాస కాలనీల్లో ఉంటున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు చెప్పిన మోత్కుపల్లి నర్సింలు



హైదరాబాద్, డిసెంబర్ 16(తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మాజీ మంత్రివర్యులు, సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింలు హైదరాబాదులోని అసెంబ్లీ హాల్లో ముఖ్యమంత్రి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పేదలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు పరుస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణలో పెరుగుతున్న అడవుల విస్తీర్ణం



హైదరాబాద్,: క్షీణించిన అడవులకు పునర్వైభవం తీసుకొచ్చేలా అటవీశాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. సర్కిల్లా వారీగా అడువుల పునరుజ్జీవన అభివృద్ధి పనులను చేపడుతున్నారు. అవసరమైన చోట ప్లాంటేషన్లు, నర్సరీలు, ఫారెస్టు రోడ్లు, ఫైర్ లైన్లు, వాచ్ టవర్లు, బేస్ క్యాంపులు, వన్యప్రాణుల సంరక్షణ నీటికుంటలు, గడ్డి మైదానాలు, చెక్ డ్యాంలు, రాతి కట్టడాలు, కందకాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగానే భద్రాద్రి సర్కిల్ పరిధిలోని ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో చేపట్టిన అటవీ పునరుజ్జీవ పనులతో ఆ ప్రాంతాల్లో క్షీణించిన అడువులు పునరుజ్జీవం పోసుకున్నాయి. అటవీ శాఖ తీసుకుంటున్న చర్యల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం క్రమంగా పెరుగుతోంది. భద్రాద్రి సర్కిల్ పరిధిలో క్షీణించిన అడవులకు పునర్వైభవం తీసుకురావటంలో భాగంగా ఎన్నో వినూత్న కార్యక్రమాలను అటవీశాఖ చేపట్టింది. ఇందులో భాగంగానే 340 ఫారెస్టు బ్లాకుల్లో 6,29,442 హెక్టార్ల విస్తీర్ణంలోని అటవీ ప్రాంతాలలో పునరుజ్జీవన పనులను చేపట్టారు. 361 కి.మీ. మేర అటవీ సరిహద్దుల వెంబడి కందకాలు తవ్వారు. మొత్తం 8619 బౌండరీ పిల్లర్లను గడిచిన ఐదేళ్లలో ఏర్పాటు చేశారు. 71 కి.మీ మేర అటవీ సరిహద్దుల వెంబడి ఇనుపకంచెలను ఏర్పాటు చేశారు. 9.3 కి.మీ.మేర అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌ల సరిహద్దుల వెంబడి రక్షణ గోడలను నిర్మించారు. 819 కి.మీ.మేర అటవీ సరిహద్దు కందకాలపైన గచ్చకాయ ప్లాంటేషన్లను చేపట్టారు. అటవీ ప్రాంతాల్లో జలసంరక్షణ చర్యలలో భాగంగా 5214 రాతికట్టడాలను, 388 నీటికుంటలు, 88 చిన్న నీటి కుంటలు, 314 చెక్ డ్యాంలు, 29 వాచ్ టవర్లను నిర్మించారు. అడవుల్లో అటవీ అధికారులు స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా 369 కి.మీ.మేర ఫారెస్ట్ రోడ్లను గడిచిన ఐదేళ్ల కాలంలో నిర్మించారు. అటవీ ప్రంతాల్లో సిబ్బంది నివాసం కోసం 55 గృహాలను నిర్మించారు. అడవులలో మంటలు నివారణ కోసం 3773 కి.మీ. మేర ఫైర్ లైన్లను ఏర్పాటు చేశారు. క్షీణించిన అటవీ ప్రాంతాలల్లో 14,012 హెక్టార్లలో ప్రాలంటేషన్లను పెంచారు. 469 హెక్టార్ల విస్తీర్ణంలో గడ్డి మైదానాలను ఏర్పాటు చేశారు. అడవిలో వాగుల వెంబడి 740 కి.మీ.మేర వెదురు ప్లాంటేషన్లను పెంచారు. క్షీణించిన అటవీ ప్రాంతాలలో 43,980 హెక్టార్లలో అటవీ పునరుజ్జీవన చర్యలను సైతం చేపట్టారు. స్థానిక వృక్ష గడ్డి జాతుల సంరక్షణకోసం 2239 హెక్టార్లలో కలుపు మొక్కలను తొలగించారు. భద్రాద్రి సర్కిల్ పరిధిలో చేపట్టిన అటవీ పునర్జీవన చర్యలతో మొత్తం 340 ఫారెస్ట్ బ్లాకులకు గానూ52 బ్లాకుల్లో 100 శాతం, 38 బ్లాకుల్లో 80 నుంచి 99 శాతం, 59 ఫారెస్టు బ్లాకుల్లో 60 నుంచి 79 శాతం, 51 ఫారెస్ట్ బ్లాకుల్లో 40 నుంచి 59 శాతం, 34 ఫారెస్ట్ బ్లాకుల్లో 40 శాతం కంటే తక్కువ విస్తీర్ణంలో అడవులు పునరుజ్జీవనం పొంది కొత్త జీవకళను సంతరించుకున్నాయి. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా అడవుల స్థితిగతులమీద ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 632 చ.కి.మీ.మేర అటవీ విస్తీర్ణం పెరిగింది. దేశంలోనే ఇది రెండవ అతిపెద్ద పెరుగుదల అటవీ విస్తీర్ణం. ఈ పెరుగుదల 2019-2021 మధ్యకాలంలో జరిగింది. ఇందులో సింహభాగం భద్రాద్రి సర్కిల్‌కే చెందుతుంది. ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలో చేపట్టిన అటవీ పునరుజ్జీవన పనులను కాంపా ప్రధాన అటవీ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి లోకేష్ జైస్వాల్ గురువారం పరిశీలించారు. గత మూడు రోజులుగా అటవీ ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి అడవుల అభివృద్ధి, వన్యప్రాణుల సంరక్షణ కోసం సిబ్బందకి సలహాలు, సూచనలు చేశారు.

# రతన్ టాటాకు చేరిన పైలెట్ల పంచాయితీ!



మానవ వనరుల విభాగం ఏకపక్షనిర్ణయాలతో తమకు అన్యాయం జరుగుతోందని, వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఎయిరిండియా పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బంది 1500 సంతకాలతో కూడిన పిటిషన్‌ను ఎయిరిండియా మాతృసంస్థ, టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటాకు పంపారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బందికి చెల్లించే జీతాలు, కాంట్రాక్ట్‌లను ఎయిండియా సవరించింది. ఈ నిర్ణయాన్ని పైలెట్ల యూనియన్లు ఇండియన్ కమర్షియల్ పైలెట్ అసోషియేషన్, ఇండియన్ పైలెట్స్ గిల్డ్‌లు వ్యతిరేకించాయి. తమని సంప్రదించకుండా హెచ్ఆర్ విభాగం కాంట్రాక్ట్ సవరణ, జీతభత్యాలపై నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ఎట్టి పరిస్థితుల్లో ఈ కొత్త చెల్లింపుల్ని అంగీకరించబోమని స్పష్టం చేశాయి. రతన్ టాటాకు పంపిన పిటిషన్‌లో ఎయిరిండియా హెచ్ఆర్ విభాగం తీరుపై పైలెట్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. సంస్థలో తమకు విలువ లేదని, శ్రమకు తగ్గ గౌరవం లేదని వాపోయారు. ఆ కారణంతోనే విధులు నిర్వహించే సమయంలో శక్తి, సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని పిటిషన్‌లో వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విమానయాన సంస్థగా తీర్చిదిద్దుతున్న ఎయిరిండియా విజయంలో తాము భాగస్వాములమేనని, ప్రయాణికులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్ అందించేలా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విమానయాన రంగం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్ని తాము అర్థం చేసుకున్నామని చెప్పారు. సమస్యల్ని పరిష్కరించుకుంటూ సంస్థతో కలిసి పనిచేసేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. 'కానీ మా సమస్యలను హెచ్ఆర్ విభాగం పట్టించుకోవడం లేదు. పరిష్కారం చూపించడం లేదని భావిస్తున్నాం. ఉత్పన్నమవుతున్న సమస్యల్ని పరిష్కరించాలని మిమ్మల్ని (రతన్ టాటాను) కోరుతున్నామని' పైలెట్లు రతన్ టాటాకు ఇచ్చిన పిటిషన్‌లో తెలిపారని నివేదికలు హైలెట్ చేస్తున్నాయి..

# ఆసియా మార్కెట్లను వణికిస్తున్న వాతారవణం..




స్టాక్ మార్కెట్లు చాలా సెన్సిటివ్. ప్రపంచంలో జరిగే అనేక విషయాలకు అవి రియాక్ట్ అవుతుంటాయి. ఇందులో వాతావరణం కూడా ఒక ప్రధానమైన అంశం. మనలో చాలా మంది ఇన్వెస్టర్లు వార్తాలకు స్టాక్ మార్కెట్లకు లింకేంటి అని అనుకోవచ్చు. ఆ విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.. ఆసియాలోని కొన్ని కీలక మార్కెట్‌లలోని స్టాక్ పికర్‌లు హీట్ వేవ్స్ నుంచి వరదల వరకు తీవ్రమైన వాతావరణ సంఘటనల కారణంగా దెబ్బతిన్నాయి. దీనికి తోడు ఎల్ నినోకి సంబంధించిన ప్రమాదాలు పెరగటం, వాతావరణ మార్పులు వేగవంతమవడంతో రాబోయే ఇబ్బందులను సూచిస్తున్నాయి. తాజాగా వరదల కారణంగా ఆస్ట్రేలియాలోని న్యూక్రెస్ట్ మైనింగ్ లిమిటెడ్ కు చెందిన టెల్ఫర్ గోల్డ్ మైన్ ఈ నెల ప్రారంభంలో మూసివేయబడింది. గత ఏడాది చివర్లో వర్షాలు వైట్‌హావెన్ లిమిటెడ్, గ్రూప్ వంటి మైనర్లకు బొగ్గు ఉత్పత్తి ఆటంకం ఏర్పడింది. అలాగే భారత్ విషయానికి వస్తే.. దశాబ్దం తర్వాత అత్యంత వేడి ఫిబ్రవరి, వైరల్ చర్మవ్యాధితో పశువుల మరణాలు పెరిగాయి. దీనివల్ల ప్రపంచంలో అధికంగా పాల ఉత్పత్తి కలిగిన దేశం పాలను దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితిని కల్పించింది. దీనికి తోడు వేసవి డిమాండ్ పెరగటం వల్ల పరాగ్ మిల్క్ ఫుడ్స్ లిమిటెడ్, హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వంటి డెయిరీ సంస్థల షేర్లు పెరుగుతున్నాయి. విపరీతమైన వాతావరణ పరిస్థితుల ఎల్లప్పుడూ ఖర్చులను పెంచుతాయి. అందువల్ల వ్యవసాయం కూడా ఆందోళనకర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ప్రస్తుతం వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం ఆసియా, ఆస్ట్రేలియాకు వేడి, పొడి వాతావరణ పరిస్థుతులు సూచించబడుతున్నాయి. దీనివల్ల ఎల్ నినో ఏర్పడే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో థాయిలాండ్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి.

# పెన్షన్ సవరణలను వ్యతిరేకిస్తూ ఉరుగ్వేలో కార్మికుల సమ్మె



మోంటేవీడియో : ప్రభుత్వ పెన్షన్ సవరణను వ్యతిరేకిస్తూ ఉరుగ్వే కార్మికులు నేడు దేశవ్యాప్త సమ్మె చేపట్టనున్నారు. నేషనల్ వర్కర్స్ కన్వెన్షన్ (పిఐటి-సిఎన్‌టి) ఈ నెల 25న 24 గంటల పాటు నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. సమ్మెలో భాగంగా నేడు ఉరుగ్వే శాసనసభ భవనం ఎదుట ర్యాలీ చేపట్టనున్నట్లు పిఐటి -సిఎన్‌టి అధికారిక ట్విటర్ ఖాతాలో ప్రకటించింది. ఉరుగ్వే అధ్యక్షుడు లూయిస్ లకాల్ పౌ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సంస్కరణపై ఈ వారం పార్లమెంటులో చర్చ జరగనుంది. ఈ సంస్కరణను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు పిఐటి -సిఎన్‌టి ప్రకటించింది. ఒకవేళ ఆమోదం పొందితే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించింది. ఈ సవరణ కార్మికుల హక్కులను కొల్లగొడుతుందని పిఐటి-సిఎన్‌టి అధ్యక్షుడు మార్సెలో తెలిపారు. ఈ సంస్కరణను ప్రజల మద్దతు లేకుండా ప్రవేశపెట్టారని, అందుకే ఓటు వేయకుండా ఉండాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. 60 సంవత్సరాల పదవీ విరమణ వయస్సును చాంబర్ ఆఫ్ డిప్యూటీస్ 65కి పెంచిందని, చర్చల అనంతరం ఈ సవరణ బిల్లు పార్లమెంటుకు వచ్చిందని అన్నారు. బిల్లులో పదవీవిరమణ వయస్సును 63గా ప్రతిపాదించినట్లు తెలిపారు. పదవీ విరమణ వయస్సు పెంపుదల కార్మిక వర్గాలకు హానికరమని యూనియన్ వాదిస్తోంది.

# బిజెపి నిర్వాకంతో ఉపాధి నిర్వీర్యం



విఆర్.పురం: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండలంలోని రేఖపల్లి పంచాయతీ ముమ్మిడివరం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారభేరి పాదయాత్ర నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ, కరపత్రాలను పంచి, బిజెపి విధానాలపై ప్రజలకు వివరించి చైతన్యపరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో సత్యనారాయణ మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి, పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. పనిప్రదేశంలో టెంట్లు, తాగునీరు వైద్య సౌకర్యాలు కల్పించాలని, గునపాలు, పారలు వంటి ఉపాధి పనిముట్లు అందించాలని, ఉపాధి కూలీలకు వేసవి బోనస్ అందించాలని కోరారు. ముమ్మిడివరం గ్రామాన్ని 41.5 కాంటూరులో చేర్చి, అటవీశాఖ ఆగడాలను అరికట్టాలని, సాగుభూములకు పోడుపట్టాలు ఇవ్వాలని కోరారు. బోయ/వాల్మీకి, బెంతుఒరియాలను ఎస్‌టి జాబితాలో చేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని ఆమోదించకుండా తిప్పిపంపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ సెక్రటరీ కురసం నాగేశ్వరరావు, చిక్కాల గ్రామస్తులు పాల్గొన్నారు4న 'చలో చింతూరు' వాల్ పోస్టర్లు ఆవిష్కరణ మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వచ్చేనెల 4న చింతూరులో నిర్వహించే బహిరంగ సభ జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కందుకూరి స్వర్ణ కోరారు. గన్నవరం గ్రామంలో సిపిఐ, సిపిఎం జిల్లా, మండల నాయకులు ఆధ్వర్యంలో చింతూరు బహిరంగసభ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. బహిరంగసభకు చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక మండలాల నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రచారభేరిలో భాగంగా గ్రామాల్లో కరపత్రాలు, వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తూ, ప్రజలను చైతన్యపరుస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, గన్నవరం ఎంపిటిసి కంటెరాజు, సిపిఎం ఎటపాక మండల కార్యదర్శి ఐవి., సిపిఐ జిల్లా నాయకులు వాసం రాము, సిపిఎం ఎటపాక మండల నాయకులు ఆకిశెట్టి రాము, సోందె రామారావు, సిపిఐ నాయకులు వల్లభనేని సత్యనారాయణ పాల్గొన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిపిఎం ఆధ్వర్యంలో సుంకరమెట్ట వారపు సంతలో ప్రచార బేరి జీపు జాతలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కిండంగి రామారావు, మండల నాయకులు పొద్దు బాలదేవ్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వివి జయ మాట్లాడారు. మోడీని అధికారం నుండి గద్దెదించి దేశ సంపదను కాపాడాలని పిలుపునిచ్చారు. గిరిజన చట్టాలు, హక్కులను బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందని తెలిపారు. .నూతన అటవీ పాలసీ విధానం తీసుకొచ్చి గిరిజనులను అడవి నుండి గెంటివేయాలని ప్రయత్నం చేస్తుందని, తక్షణమే ఈ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి దేశంలో మూడోసారి అధికారంలో రావాలని ప్రయత్నిస్తుందని అన్నారు. విశాఖ స్టీల్, రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పొంగి రామన్న, బుజ్జి బాబు, కె.బుజ్జిబాబు, జోషి, అప్పన్న, నానిబాబు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# 26 ప్రాంతాల్లో విద్యుత్తు వాహన ఛార్జింగ్ కేంద్రాలు



హైదరాబాద్: 'రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు వాహనాలకు పెద్దపీట వేస్తున్నందున పౌరసరఫరాల సంస్థ గోదాములు, పెట్రోలు బంకుల్లో విద్యుత్తు వాహన ఛార్జింగ్ కేంద్రాలతోపాటు సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న ఆరు నెలల్లో కొన్నింటినైనా సిద్ధం చేయాలని ఆయన సూచించారు. పౌరసరఫరాల శాఖ, సంస్థల విద్యుత్తు బిల్లులను కనిష్ఠ స్థాయికి తేవాలన్నది లక్ష్యమని వెల్లడించారు. విద్యుత్తు ఛార్జింగ్ కేంద్రాలు, సోలార్ విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటుపై టెడ్కో, తెలంగాణ సోలార్ అసోసియేషన్ ప్రతినిధులతో ఇక్కడి పౌరసరఫరాల భవన్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్‌సింగ్ మాట్లాడుతూ..'సంస్థకున్న మూడు పెట్రోలు బంకులు, 26 గోదాముల్లో ఛార్జింగ్ కేంద్రాలతోపాటు సోలార్ విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలి. అన్ని జిల్లా కార్యాలయాలనూ అందుకు అనువుగా మార్పులు చేయాలి. హైదరాబాద్‌లోని పౌరసరఫరాల కార్యాలయంలో అనుకూలత ఉన్నందున తక్షణం అక్కడ సౌర విద్యుత్తు వ్యవస్థ ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని 3వేల రైస్‌మిల్లులనూ ఇలా సిద్ధం చేసుకుంటే వాటిపై ఆర్థిక భారం తగ్గుతుంది. ఒక్కో మిల్లు ద్వారా కనీసం 500 కేవీ సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయవచ్చు. అక్కడ వినియోగించేది 250 కేవీకి మించదు. మిగులు విద్యుత్తునంతా ప్రభుత్వానికి విక్రయించే వెసులుబాటు ఉంది. వ్యవస్థ ఏర్పాటుకయ్యే వ్యయంలో 70 శాతం సబ్సిడీ లభిస్తుంది. కేవలం 30 శాతమే భరించాల్సి ఉంటుంది. ఆ దిశగా మిల్లర్లను ప్రోత్సహించాలి' అని రవీందర్‌సింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ జానయ్య, తెలంగాణ సోలార్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ గౌడ్, అధికారులు భాస్కర్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటానికి ఆశ వర్కర్లు సన్నద్ధం కండి



గుంటూరు : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సాధనకు ఆశ వర్కర్లు పోరాటానికి సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి పిలు పునిచ్చారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశం పాత గుంటూరులోని సిఐటియు కార్యాలయంలో కె.లక్ష్మి అధ్యక్షతన జరిగింది. నేతాజి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు వేతనాలు పెంచామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం అలవిగాని పనిభారాన్ని మోపి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తోందని విమర్శించారు. ఫలితంగానే రాష్ట్రంలో ఇటీవల ఇద్దరు ఆశ వర్కర్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. ఆశా వర్కర్లకు సంక్షేమ పథకాలన్నీ రద్దు చేస్తున్నారని, రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఏమీ లేకుండా 60 ఏళ్లకు రిటైర్మెంట్ చేస్తున్నారని అన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆశా వర్కర్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు పూర్తవుతున్నా ఈ కాలంలో కేంద్ర ప్రభుత్వ పథకాలైన అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశ తదితర పథకాల కార్మికులకు ఒక్క రూపాయి కూడా జీతం పెంచలేదని, కాకులను కొట్టి గద్దలను మేపుతున్న విధంగా మోడీ పాలన ఉందని మండిపడ్డారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జ్యోతి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు సెలవుల సౌకర్యం లేదని, నిర్దిష్టమైన పని గంటలు లేవని, అన్ని పనులూ అధికారులు పైస్థాయి ఉద్యోగులు ఆశా వర్కర్లపై నెట్టి వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు. యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఐక్యమై ప్రతిఘటించడం ద్వారానే హక్కులను కాపాడుకోగలరని పిలుపునిచ్చారు. సమావేశంలో యూనియన్ జిల్లా నాయకులు స్వర్ణకుమారి, టి.ధనలక్ష్మి, డి.పద్మావతి, కె.శ్యామల పాల్గొన్నారు.

# సంఘటిత పోరుతో సమస్యల పరిష్కారం

పంగులూరు: కార్మికులంతా ఐక్యమై సంఘటితంగా పోరు సల్పితే సమస్యలు పరిష్కారం అవుతాయని, సిఐటియు బాపట్ల జిల్లా సహాయ కార్యదర్శి ఎం రామాంజనేయులు అన్నారు. సిఐటియు పంగులూరు మండల మహాసభ పంగులూరులో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రామాంజనేయులు మాట్లాడుతూ, సమస్యలతో సతమతమయ్యే కార్మికులంతా ఐక్యం కావాలని కోరారు. గ్రామాల్లో ఉండే అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, అందరూ ఐక్యమై పనిచేయాలని అన్నారు. కార్మికులు ఐక్యం కాకుండా ఉండేందుకు, వారి పోరాటాలను విచ్ఛిన్నం చేసేందుకు పాలక పక్షాలు ప్రయత్నం చేస్తాయని, వాటిని తిప్పికొట్టి కార్మికులంతా ఐక్యం కావాలన్నారు. పంచాయతీ కార్మికులు ఒక్కరోజు సమ్మె చేస్తే, గ్రామాలు మొత్తం ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందేనని, అధికారులు కార్మిక హక్కులను కాలరాయకుండా, వారి హక్కులను కాపాడాలని అన్నారు. పంగులూరు మండలంలో కార్మికులకు అండగా ప్రజా సంఘాలు ఉన్నాయని, సిఐటియును బలపరుచుకుని ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని రామాంజనేయులు కోరారు. ఈ సభకు పంచాయతీ కార్మికుడు నూతలపాటి బాబురావు అధ్యక్షత వహించగా, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయిని వినోద్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు తదితరులు మాట్లాడారు. తిప్పికొట్టి కార్మికులంతా ఐక్యం కావాలన్నారు. పంచాయతీ కార్మికులు ఒక్కరోజు సమ్మె చేస్తే, గ్రామాలు మొత్తం ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందేనని, అధికారులు కార్మిక హక్కులను కాలరాయకుండా, వారి హక్కులను కాపాడాలని అన్నారు. పంగులూరు మండలంలో కార్మికులకు అండగా ప్రజా సంఘాలు ఉన్నాయని, సిఐటియునుమహాసభ సందర్భంగా పంగులూరు మండల పంచాయతీ కార్మికుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్‌గా గుడిపాటి మల్లారెడ్డి, సందిపోగు ఇర్మియా, కట్టా ఇర్మియా, నూతలపాటి డొనేష్, పాటిబండ్ల మత్తయ్య, మట్టకొయ్య సుబ్బారావు, వలేరు సుబ్బయ్యలను ఎన్నుకున్నారు.



# ఐటీడీఏ పరిధిలోని వెలుగు శాఖలో ఇష్టారాజ్యం

పార్వతీపురం:ఐటీడీఏ పరిధిలో ఉన్న వెలుగు శాఖలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో వారు ఆడింది ఆట.. పాడింది పాటగా మారిందనే వాదనలు లేకపోలేదు. ప్రధానంగా ఆ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా నిధుల వినియోగం జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారుల అనుమతితో నిబంధనల ప్రకారమే సొ మ్ము ఖర్చు చేస్తున్నామని సిబ్బంది చెబుతున్నా.. ఆ పరిస్థితి వెలుగు శాఖలో లేనట్లు తెలుస్తోంది. ప్రధానగా ధాన్యం కమీషన్ విషయానికొస్తే.. సెర్ప్ నుం చి వచ్చిన సొమ్మును గిరిజన సమాఖ్య బ్యాంకు ఖాతాలో జమ చేయాల్సి ఉంది. ఒకవేళ అలా కాకుంటే జమ చేయించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది. కానీ ఆ పరిస్థితి లేకపోవడంతో వెలుగుశాఖ ఖాతా ల్లో ఆ సొమ్మును జమ చేసుకుంటూ దానిపై వడ్డీతో పాటు అసలు కూడా ఆ శాఖ కార్యాలయం అవసరాల కోసం వినియోగించుకోవడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. మొత్తంగా ధాన్యం కొనుగోలు కమీషన్ సొమ్ము సుమారు రూ.40 లక్షలు వెలుగుశాఖ తమ కార్యాలయ అవసరాల కోసం వినియోగించుకున్నట్లు తెలిసింది. సెర్ప్ నిబంధన ప్రకారం రూ.25 వేల ఖర్చు దాటితే వారి శాఖ ఉన్నతాధికారులు అనుమతులును పొందాల్సి ఉంది. కానీ కార్యాలయ మరమ్మతుల కోసం రూ.1,50,000 ఖర్చు



చేసినట్లు సమాచారం. గతంలో పాచిపెంట మండలంతో పాటు గుమ్మల క్ష్మీపురం మండలంలో రెండు రూరల్ రిటైల్ చైన్ దుకాణాలు ఉండేవి. 2022 వరకు లాభాల బాటలో ఉండే దుకాణాలు నేడు మూతప డడానికి కారణాలు ఏమిటి? పెట్టుబడి ఎక్కడికి వెళ్లిందనేది తేల్చాల్సిన అవసరం ఉంది. గతంలో వన్‌స్టాప్ సర్వీసెస్‌లో 34 ల్యాబ్ టాప్‌లు మాయమైనట్టు సమాచారం. ఇవి ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఉందని ఆ కార్యాలయ సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. చింతపండు ప్యాకేజీ మిషన్లతో పాటు ఇతర మిషన్లను అధిక రేట్లు చెల్లించి కొనుగోలు చేసినట్లు ఆరోపణలున్నాయి. అవి ఇప్పుడు నిరుపయోగంగా ఉన్నాయి. వందన్ వికాస్ కేంద్రాల విషయంలో గతంలో అవకతవకలు జరిగాయి. ముందస్తు చెల్లింపులపై ఆరోపణలు రావడంతో అప్పటికప్పుడు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. ఏదేమైనా వెలుగుశాఖలో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ చాపకింద నీరులా ఇటువంటివి ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఐటీడీఏ పీవో, ఆయా శాఖల సెక్టోరియల్ అధికారులు స్పందించి తగు చర్యలు తీసు కోవాలని జిల్లావాసులు కోరుతున్నారు. యంత్రాల కొనుగోలులో కూడా నిర్లక్ష్యం బయటపడింది. ఎనిమిది నెలల కిందట పసుపు ప్యాకింగ్ మిషన్లు రెండు, చిరుధాన్యాలకు సంబంధించి మరో రెండు యంత్రాలను కొనుగోలు చేశారు. వీటి విలువ రూ.30 లక్షలుకాగా.. సంబంధించి యంత్రాల సరఫరాదారుడికి చెల్లించారు. యంత్రాల వినియోగానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా అవసరం. షెడ్లు సైతం నిర్మించాలి. కానీ అవేవీ చేయకుండా హడావుడిగా యంత్రాలను కొనుగోలు చేశారు. ఇప్పుడు విద్యుత్ సరఫరా లేకపోవడం, షెడ్లు లేకపోవడంతో కార్యాలయం లో నిరూపయోగంగా పడి ఉన్నాయి. అటు యంత్రాలకు ముందస్తు చెల్లింపులపై కూడా ఆరోపణ లు వస్తున్నాయి. యంత్రాలను అమర్చి ట్రయల్ రన్ వేసిన తరువాతే చెల్లింపులు చేయాలి. కానీ ముందస్తు చెల్లింపులు చేయడం అనుమానాలకు తావిస్తోంది. దీనిపై దర్యాప్తు చేస్తే నిజాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## తాత్కాలిక రోడ్డు పనులపై విమర్శలు




బొబ్బిలి: బొబ్బిలి పరిధి గొల్లపల్లి దాడితల్లి సిరిమానో త్సవం వచ్చే నెల 1 నుంచి మూడు రోజుల పాటు నిర్వహిం చనున్నారు. అయితే సిరిమాను ఊరేగింపు కోసం తిరిగే పట్టణ రహదారులన్నీ చాలా అధ్వానంగా తయారయ్యాయి. ప్రతీసారీ మరమ్మతులతో సరిపెట్టడంతో మూణ్ణాళ్ల ముచ్చ టగా తయారవుతున్నాయి. ఇలా మరమ్మతు చేసిన కొద్ది రోజులకే పెద్దపెద్ద గోతులతో దర్శనమిస్తున్నాయి. అమ్మవారి గుడి నుంచి పూల్‌బాగ్ రోడ్డు, కళాశాల రోడ్డు చాలా ప్రమాదకరంగా తయారయా యి. సిరిమాను ఊరేగింపునకు అనువుగా పనులు చేపట్టేలా మున్సిపాలిటీ నిధుల నుంచి సమారు రూ.10 లక్షలు మేర కేటా యించారు.

# తుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు

తుని, : తుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై 14400 సీఎంవో కాల్ సెంటర్ స్పందనలో ఫిర్యాదుపై ఏసీబీ అధికారులు స్పందించి దాడులు చేశారు. అధికారులు కార్యాలయాన్ని వారి అధీనంలోకి తీసుకున్నారు. అనంతరం కార్యాల యంలోని అన్నిప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దీంతో అక్కడేఉన్న దేవుడి గూటిలో, గది మూలల్లో అక్రమ సొమ్మును గుర్తించారు. కార్యాలయం లోపల ప్రైవేటువ్యక్తులు, దస్తావేజు లేఖర్లు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. రిజిస్ట్రేషన్‌కు అవసరానికి మించి సొ మ్ములు తీసుకొచ్చిన వారిని గుర్తించి విచారించారు. సీఎంవో కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యంలో అక్రమాలు, అవకతవకలు జరి గినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. సీఎంవో సెంటర్‌కు స్పందనలో వచ్చిన ఫిర్యాదు మేరకు తుని సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యంపై దాడులు చేశామని ఏసీబీ ఏఎస్పీ సీహెచ్ సౌజన్య తెలిపారు. కార్యాలయానికి వ చ్చిన వెంటనే నలుమూల పరిశీలించగా దేవుడు గూటిలో, గది మూలల్లో అక్రమంగా ఉన్న రూ.41050 సొమ్ము స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇక్కడ ప్రైవేటు వ్యక్తుల, దస్తావేజులేఖరాజ్యమేలుతున్నారని గుర్తించారన్నారు. రిజిస్ట్రేషన్‌కోసం వచ్చినవారు అవసరానికి మిం చి సొమ్ము తీసుకొచ్చారని, దానిపై పూర్తిగా విచారించాల్సి ఉందన్నారు. అవకతవకలు జరిగి నట్టు గుర్తించామని, దాడుల్లో ఏసీబీ సీఐలు వి.పుల్లారావు, వాసుకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. ఈ ఏడాది జనవరిలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో విజిలెన్స్



దాడులు జరిగాయి. అప్పుడు తుని వస్తున్నారని సమాచారం తెలుసుకున్న సబ్‌రిజిస్ట్రార్ సిబ్బంది విధుల సమయం ముగియకుండానే పరుగులు తీశారు. అప్పుడు విజిలెన్స్ అధికారులనుంచి తప్పించుకున్నా ఇప్పుడు 14400 స్పందన ఫిర్యాదుతో ఏసీబీ వలలో చిక్కుకున్నారు. అక్రమంగా కార్యాల యంలో ఉన్న సొమ్ముతో అడ్డంగా బుక్కయ్యారు.˘బ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా జీఎస్టీ రోడ్డు దస్తా వేజు లేఖరులతో, ఆఫీసులవద్ద జనంతో కళకళలాడింది. ఏసీబీ అధికారుల దాడులు చేస్తు న్నారని తెలిసిన క్షణంలోనే షాపులను మూసివేసి పరుగులు తీశారు. అప్పటికే రిజిస్ట్రేషన్ కోసం డాక్యుమెంట్లు పెట్టిన దస్తావేజులేఖర్లు కార్యాలయంలోనే ఉండడంతో వారిని బయటకు వెళ్లకుండా చేసి రిజిస్ట్రేషన్‌లను ఏసీబీ అధికారులు దగ్గరుండి చేయించారు. కక్షిదారుల వద్ద అవసరానికి మించి సొమ్ములు న్నాయని గుర్తించారుపరిశీలిస్తున్నారు. ఏసీబీ దాడులు సమాచారం తెలిసి రెవెన్యూ కార్యాలయ అధికారులు ఉలిక్కిపడ్డారు.

# అధిక దిగుబడులిచ్చే వంగడాలపై దృష్టి

గరుగుబిల్లి, : అధిక దిగుబడులను అందించే నూతన వంగడాలను రైతులకు అందించే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిశోధన సంచాలకులు ఎల్.ప్రశాంతి తెలిపారు. పరిశోధనలతో వచ్చే సత్ఫలితాలు రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఉల్లిభద్ర డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల ప్రాంగణంలో ఉన్నత పర్వతశ్రేణి, గిరిజన మండల పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చింతపల్లి, సీతంపేట, రస్తాకుంటుబాయి పరిశోధన కేంద్రాల్లో అధిక దిగుబడులు ఇచ్చే నూతన వంగడాలు, తెగుళ్ల నివారణ, సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై పరిశోధనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూపరీక్షలు నిర్వహించి, శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులో ఎరువులు వినియోగించాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో సేంద్రియ విధానంలో పండించే పంటలకు విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చడంతో అధిక ఆదాయం వస్తుందని చెప్పారు. చింతపల్లిలో విదేశీ పూల సాగుపై పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. వాణిజ్య సరళిలో పండించేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులకు వ్యవసాయ క్షేత్రాలు సందర్శన ఏర్పాటు చేయడంతో పాటు పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. చింతపల్లి పరిశోధన కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ ఎం.సురేష్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసేందుకు ప్రత్యేకంగా సర్టిఫికేషన్ కోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాతావరణ సూచనలను ప్రత్యేక బులిటెన్ ద్వారా రైతులకు అందిస్తామని వెల్లడించారు.



ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ విస్తరణ సంచాలకులు ఎ.సుబ్బారామిరెడ్డి మాట్లాడుతూ.. కూలీల కొరతను అధిగమించేందుకు యాంత్రీకరణ, నూతన వ్యవసాయ విధానాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర వ్యవసాయ విధానం పాటించడం కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఒక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పరిశోధన కేంద్రాల్లో తయారు చేసిన ప్రచురణలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నైరా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాసరావు, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల వ్యవసాయ అధికారులు కె.రాబర్ట్‌పాల్, కె.శ్రీధర్, జిల్లా ఉద్యాన అధికారి కేఎస్ఎన్ రెడ్డి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ దీక్షేశ్వరరావు, ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ ప్రసన్నకుమార్, శాస్త్రవేత్తలు , వ్యవసాయ, ఉద్యాన అనుబంధాల శాఖల అధికారులు, రైతులు, ఉత్పత్తి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి లోకేష్ పాదయాత్ర



కర్నూలు: టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. లోకేష్ చేస్తున్న పాదయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. అడుగడుగునా లోకేష్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాదయాత్రలో పాల్గొంటున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. ప్రస్తుతం మంత్రాలయం నియోజకవర్గంలో పాదయాత్ర పూర్తి అయింది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించింది. ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజవర్గాల్లో పాదయాత్ర చేసిన లోకేష్ ఆయా సామాజిక వర్గాలు, రైతులు, ప్రజలు, యువత చెప్పిన సమస్యలను సామరస్యంగా వింటూ టీడీపీ ప్రభుత్వం రాగానే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈరోజు మంత్రాలయం నియోజకవర్గం మంత్రాలయం విడిది కేంద్రం నుంచి 83వ రోజు యువగళం పాదయాత్రను లోకేష్ ప్రారంభించారు. కాసేపటికే మంత్రాలయం నియోజకవర్గంలో పూర్తై ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించింది. దీంతో లోకేష్‌కు టీడీపీ ఇన్‌చార్జ్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అంతకు ముందు పాదయాత్ర చేస్తున్న యువనేతను మంత్రాలయం నియోజకవర్గం కల్లుదేవకుంట గ్రామస్తులు కలిసి సమస్యలను విన్నవించారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న సిమెంటు రోడ్లు టీడీపీ హయాంలో నిర్మించినవేనని యువనేతకు చూపి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ గ్రామంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, ఓవర్ హెడ్ ట్యాంక్ మంజూరు చేయాలని కోరారు. సాగునీటి సమస్య పరిష్కారానికి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలన్నారు. అలాగే మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని వినతి చేశారు. పీహెచ్‌సీలో డాక్టర్, రెగ్యులర్ స్టాఫ్‌ను నియమించాలని యువనేతను గ్రామస్తులు కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ... ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చాక గ్రామసీమలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారనిమండిపడ్డారు. గ్రామపంచాయితీలకు చెందిన రూ.8660 కోట్లు దొంగిలించారని ఆరోపించారు. తాను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నపుడు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి ఇంటింటికీ తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో డ్రైనేజీ, ఇతర సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని లోకేష్ తెలిపారు.

# యూజర్ ఛార్జీల భారం రూ.10 కోట్లు

చిత్తూరు : స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖ ద్వారా మరింత ఆదాయాన్ని పిండేందుకు ప్రభుత్వం కొత్త బాదుడు మొదలు పెట్టింది. సామాన్యులపై యూజర్ ఛార్జీలను పెంచుతూ రాత్రికి రాత్రే (జీవోనెం బరు 192) ఉత్తర్వులు జారీ చేసింది. రైతులు, సామాన్యులు ఎక్కువగా పొందే ఎన్‌కంబరెన్సీ సర్టి ఫికెట్(ఈసీ), సర్టిఫైడ్ కాపీ(సీసీ)లపై పెనుభారం మోపింది. నకలు, స్టాంపులు, మార్కెట్ వ్యాల్యూ, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, సొసైటీ, ఫర్మ్ రిజిస్ట్రేషన్లు, ఇలా అన్ని సేవలపై ఛార్జీలను పదేసి రెట్లు పెంచేసింది. దీంతో జిల్లాలోని సామాన్యులపై ఏటా రూ.10కోట్ల మేరకు అదనపు భారం పడింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై అన్ని వర్గాల్లో విమర్శలు మొదలయ్యాయి. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గతంలో పెంచిన ప్రభుత్వం ఇప్పుడు యూజర్ ఛార్జీలను పెంచింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రజత్‌భార్గవ్ ఉత్తర్వులు జారీ చేశారు. పెంపు వెంటనే అమల్లోకి వచ్చేసిందని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వు నకళ్లను బుధవారం జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం అన్ని ఎస్ఆర్‌వోలకు పంపింది. సింగిల్‌విండోల ద్వారా రుణాలు పొందే రైతుపై రూ.50 నుంచి అన్ని రకాల ఛార్జీలపై రూ.1500 వరకు భారం పడిందని ఆరోపిస్తున్నారు. సొసైటీల్లో అప్పులు, తనఖా రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీలపై యూజర్ ఛార్జీల పెంపువల్ల తీవ్ర ఇబ్బందులు కలిగే అ వకాశం ఉంది. వీలునామాలు, గిఫ్ట్ డీడ్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లతో పాటు సేల్ డీడ్‌లకు రూ.500 చొప్పున యూజర్ ఛార్జీలు కట్టాలి. మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్ గతంలో రూ.10 ఉంటే ఇప్పుడు రూ.50కి పెంచారు. భూములకు ఇచ్చే ఈసీ గతంలో రూ.10, రూ.20 ఉండగా ఇప్పుడు రూ.100కు




పెంచారు. సర్టిఫైడ్ కాపీ ఛార్జీ రూ.20 ఉంటే రూ.100కు పెంచారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కాపీ బుక్–1, బుక్–3, బుక్–4 కావాలంటే పది పేజీలకు రూ.100 నుంచి రూ.200 ఉంటే దాన్ని అమాంతం రూ.500 పెంచారు. అదనంగా షీట్ కావాలంటే గతంలో రూ.5 ఉండగా ఆ ఛార్జీని రూ.10 చేశారు. రూ.5వేల స్టాంపు పేపర్లకు రూ.10 చెల్లిస్తే దాన్ని ఇప్పుడు రూ.50కి, రూ.5వేలకు పైబడిన స్టాంపు పేపర్లపై రూ.20 ఉండే ఛార్జీని ఇప్పుడు ఐదు రెట్లు అనగా రూ.100కు పెంచారు. ఫర్మ్ రిజిస్ట్రేషన్‌కు, సొసైటీ బైలాకు రూ.50 ఉంటే ఆ ఛార్జీని రూ.100కు పెంచారు. రూ.10వేల నుంచి రూ.లక్ష వరకు ఉండే స్టాంపు పేపర్ ఛార్జీ రూ.500, రూ.లక్షకు పైబడి ఉంటే ఛార్జీని రూ.20 నుంచి రూ.100కు పెంచారు. సర్టిఫికెట్ కాపీ ఆఫ్ బైలా రూ.50 ఉంటే దాన్ని రూ.100 పెంచారు. ఛార్జీలను అనాలోచితంగా పెంచిందని రైతులు, సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ జీవోను వెనక్కు తీసుకోవాలని డిమాండు చేస్తున్నారు.

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఏసీబీ తనిఖీలు

తిరుపతి : తిరుపతి రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ కార్యాలయంలో అవినీతి జరుగుతోందని, అక్రమంగా ముక్కుపిండి వసూలు చేస్తున్నారని పెద్దఎత్తున ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 14400కి ఫిర్యాదులు అందిన క్రమంలో ఏఎస్పీ దేవప్రసాద్ నేతృత్వంలో డీఎస్పీ జనార్దన నాయుడు, ఐదుగురు సీఐలు, ఇద్దరు ఎస్ఐలు, 10 మంది సిబ్బంది మధ్యాహ్నం 3.15 గంటలకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయం లోంచి ఎవరినీ బయటకు పోనీయ్యకుండా చర్య లు తీసుకున్నారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.



కార్యాలయ తలుపులు మూసేసి తనిఖీలు ప్రారంభించారు. కార్యాలయం లోపలున్న ఇద్దరు వ్యక్తులను ప్రశ్నించి దళారులుగా నిర్ధారించుకున్నారు. వారు ఏ లావాదేవీల నిమిత్తం వచ్చారో తెలుసుకుని ఆ రిజిస్ట్రేషన్లను, లావాదేవీలను పరిశీలించారు. అలాగే జరిగిన మొత్తం రిజిస్ట్రేషన్లు ఎన్ని, వాటికిగాను ఎంతమేరకు నగదు లావాదేవీలు జరిగాయో పరిశీలించారు. అకౌంట్స్ సెక్షన్‌లో అకౌంట్లను, నగదును పరిశీలించి లెక్కతేల్చిన ఏసీబీ అధికారులు జరిగిన లావాదేవీలకంటే 1.53లక్షల రూపాయలు అదనంగా ఉన్నట్టు గుర్తించి సీజ్ చేశారు. పలు రికార్డులతో పాటు ఆన్‌లైన్‌లో కూడా ఏసీబీ అధికారులు పరిశీలించారు. అనుమానం వచ్చిన రిజిస్ట్రేషన్లకు సంబంధించిన దస్త్రాలే చెప్పలేక పోయినట్టు తెలుస్తోంది. పలు రిజిస్ట్రేషన్లను పెండింగ్‌లో ఉంచినట్టు గుర్తించి వాటికి సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఏసీబీ తనిఖీలు అర్ధరాత్రి దాటిన తరువాత కూడా కొనసాగాయి. తనిఖీలు గురువారం కూడా కొనసాగే పరిస్థితి ఉందని, పూర్తయ్యేవరకూ వివరాలు చెప్పలేమని ఏసీబీ ఏఎస్పీ దేవప్రసాద్ తెలిపారు.

## ఉపాధ్యాయుల సస్పెన్షన్ సరికాదు: ఫ్యాప్టో

చిత్తూరు : విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తనిఖీల పేరిట రాష్ట్రమంతా తిరుగుతూ ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం సరికాదని ఫ్యాప్టో నేత హృదయరాజు పేర్కొన్నారు. దీనిపై జిల్లా ఫ్యాప్టో నాయకులు పీసీఆర్ ఉన్నత పాఠశాల స్పాట్ కేంద్రం ముందు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల్ని భయభ్రాంతుల్ని చేసేలా ప్రవీణ్ ప్రకాష్ వ్యవహరించడాన్ని ఫ్యాప్టో ఖండిస్తోందన్నారు. ప్రభుత్వ లోపాలను ఉపాధ్యాయులపై నెట్టడం సరికాదన్నారు. ఆయన తీరు మార్చుకోకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసనలో ఫ్యాప్టో నాయకులు మునాఫ్, రమణ, మునీర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పారిశుధ్య విధుల్లో పాల్గొనండి



తిరుమల : సులభ్ సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సమ్మెకు వెళ్లడం బాధాకరమని, టీటీడీలో పనిచేస్తున్న అన్ని విభాగాల అధికారులు, రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులంతా దీన్ని సమర్థంగా ఎదుర్కోవాలని ఈవో ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. పారిశుధ్య కార్మికులు సమ్మె కొనసాగిస్తున్న నేపథ్యంలో తిరుమలలోని శ్రీవారిసేవా సదన్‌లో జిల్లా అధికార యంత్రాంగం, టీటీడీ విభాగాల అధిపతులు, ఉద్యోగ సంఘాల నాయకులతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. సమస్య వస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలే తప్ప ఇలా వ్యవస్థను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. సులభ్ కార్మికులతో టీటీడీకి నేరుగా ఎలాంటి సంబంధం లేదన్నారు. సంబంధిత ఏజెన్సీ యే వారి సమస్యలను పరిష్కరిం చాలన్నారు. ఉన్నట్టుండి భక్తులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరించిన క్రమంలో సంబంధిత ఏజెన్సీపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై చట్టపరమైన సలహాలు తీసుకుంటామన్నారు. టీటీడీ 8 వేల మంది రెగ్యులర్, 4 వేల మంది కార్పొరేషన్ ఉద్యోగులు ఉన్నారని, ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విభాగాధిపతుల ఆధ్వర్యంలో టీటీడీ ఉద్యోగులందరూ సెక్టార్లవారీగా పారిశుధ్య విధులు నిర్వహించాలని కోరారు. ఆసక్తిగల శ్రీవారి సేవకులను కూడా ఆహ్వానించాలని పీఆర్వోను ఆదేశించారు. ఇలా 25 రోజుల పాటు పారిశుధ్య విధులు నిర్వహించాలని, సంబంధిత ఏజెన్సీ యే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఉన్నట్టుండి భక్తులకు ఇబ్బంది కలిగేలా వ్యవహరించిన క్రమంలో సంబంధిత ఏజెన్సీపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే ఆ తర్వాత కొత్త ఏజెన్సీకి పారిశుధ్య విధులు అప్పగిస్తామన్నారు. కలెక్టర్ వెంకట్రరమణారెడ్డి మాట్లాడుతూ టీటీడీలో సమ్మెలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తీసుకోవాలనే అంశంపై చట్టపరమైన సలహాలు తీసుకుంటామన్నారు. టీటీడీ 8 వేల మంది రెగ్యులర్, 4 వేల మంది కార్పొరేషన్ ఉద్యోగులు ఉన్నారని, ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విభాగాధిపతుల ఆధ్వర్యంలో టీటీడీ ఈ మూడు రోజుల పాటు తిరు పతి జిల్లాలోని పంచాయతీల నుంచి సిబ్బందిని పారిశుధ్య విధులకు రప్పిస్తున్నట్టు తెలిపారు. ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమ్మె వెనుక కొన్ని శక్తుల కుట్ర ఉందని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మున్సిపల్ కమిషనర్ హరిత మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులసమ్మె నేపథ్యంలో భక్తులకు లేకుండా సహయ సహకారాలు అందిస్తామన్నారు. వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూభక్తులకు ఇబ్బంది లేకుండా పారిశుధ్య విధుల్లో పాల్గొంటామన్నారు. జేఈవో సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్‌కుమార్, ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజి, లాఆఫీసర్ రెడ్డెప్పరెడ్డి, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావుతో పాటు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన మూడో రోజు ఆట




ఆస్ట్రేలియా - పాకిస్తాన్ మధ్య పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో ఆసీస్ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా.. 2 వికెట్ల నష్టానికి 84 పరుగులు చేసింది. తద్వారా ఆ జట్టు 300 పరుగుల ఆధిక్యంలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్‌ను 271 పరుగులకే ఆలౌట్ చేయడంతో ఆసీస్‌కు 216 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది.

132-2 పరుగుల ఓవర్ నైట్ స్కోరు వద్ద మూడో రోజు ఆట ఆరంభించిన పాకిస్తాన్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఖుర్రమ్ షాజాద్ (7) పరుగులేమీ జతచేయకుండానే ఔట్ అయ్యాడు. పాకిస్తాన్ భారీ ఆశలు పెట్టుకున్న బాబర్ ఆజమ్ (21)ను మిచెల్ మార్ష్ పెవిలియన్‌కు పంపాడు.

ఆ తర్వాత పాకిస్తాన్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. అర్ధ సెంచరీ చేసిన ఇమామ్ ఉల్ హక్ (62)ను స్పిన్నర్ నాథన్ లియాన్ బౌలింగ్‌లో కీపర్ అలెక్స్ కేరీ స్టంపౌట్ చేయగా.. మిడిలార్డర్ బ్యాటర్ సౌద్ షకీల్ (28), వికెట్ కీపర్ సర్ఫరాజ్ అహ్మద్ (3) కూడా విఫలమయ్యారు. ఆ తర్వాత వచ్చిన వారిలో అఘా సల్మాన్ (28 నాటౌట్) ఫర్వాలేదనిపించగా.. ఫహీమ్ అష్రఫ్ (9), అమీర్ జమాల్ (10), షహీన్ షా అఫ్రిది (4)లూ ఇలా వచ్చి అలా వెళ్లారు. తొలి ఇన్నింగ్స్‌లో216 పరుగుల ఆధిక్యం సాధించిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లో ఆరంభంలోనే ఫస్ట్ ఇన్నింగ్స్ సెంచరీ హీరో డేవిడ్ వార్నర్ డకౌట్ అయ్యాడు. ఆ వెంటనే మార్నస్ లబూషేన్ (2) కూడా ఔట్ అయ్యాడు. ఈ రెండు వికెట్లూ షాజాద్‌కే దక్కాయి. అయితే ఉస్మాన్ ఖవాజా (34 బ్యాటింగ్), స్టీవ్ స్మిత్ (43 బ్యాటింగ్)లు మరో వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డారు. పెర్త్ టెస్టులో నాలుగో రోజు ఆట కీలకంగా మారనుంది.

# రోహిత్ కెప్టెన్సీ తొలగింపు ఎఫెక్ట్




ముంబై ఇండియన్స్ సారథిగా రోహిత్ శర్మను తప్పించి హార్దిక్ పాండ్యాను నియమించిన వెంటనే ఆ జట్టుపై హిట్‌మ్యాన్ అభిమానుల ఆగ్రహానికి ముంబైకి షాకులు తప్పలేదు.

రోహిత్ అభిమానులు ముంబై ఇండియన్స్ ఫ్లాగ్‌ను తగులబెట్టడం, ఆ జట్టు యాజమాన్యాన్ని దూషిస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఫ్యాన్స్ ఆగ్రహంతో ముంబైకి మరో షాక్ తప్పలేదు. రోహిత్ ఫ్యాన్స్ దెబ్బకు ఇన్నాళ్లూ ఇన్‌స్టాగ్రామ్‌లో అత్యధిక మంది ఫాలో అయ్యే ఐపీఎల్ టీమ్‌గా ఉన్న ముంబై ఇండియన్స్‌ను చెన్నై సూపర్ కింగ్స్ అధిగమించింది.

రోహిత్‌ను తొలగించకముందు ఇన్‌స్టాగ్రామ్‌లో ముంబై ఇండియన్స్‌కు 13.9 మిలియన్ల ఫాలోవర్స్ ఉండేవాళ్లు. కానీ రోహిత్‌ను తొలగించి పాండ్యాను సారథిగా చేశాక ఆ జట్టు ఫాలోవర్స్ సంఖ్య 12.9కు పడిపోయింది. చెన్నై సూపర్ కింగ్స్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 13 మిలియన్ల ఫాలోవర్స్ ఉండటంతో ఆ జట్టు ముంబైని అధిగమించినట్టైంది. ఇన్‌స్టాగ్రామ్‌తో పాటు ఎక్స్ (ట్విటర్)లో సీఎస్కే 10 మిలియన్ ఫాలోవర్స్‌తో మోస్ట్ ఫాలోడ్ ఐపీఎల్ టీమ్‌గా ఉన్న విషయం తెలిసిందే. హిట్‌మ్యాన్‌ను తొలగించిన తర్వాత అతడి అభిమానులు సోషల్ మీడియాలో ముంబై ఇండియన్స్ ఖాతాలను అన్‌ఫాలో చేస్తుండటంతో ముంబైకి షాకులు తప్పడం లేదు.

ఇన్‌స్టా, ట్విటర్‌తో పాటు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో కూడా ముంబైకి అన్‌ఫాలోలు పెరుగుతున్నాయి. అంతేగాక ఎక్స్‌లో 'షేమ్ ఆన్ ఎంఐ', 'అంబానీ', 'అన్‌ఫాలో'లు ట్రెండ్ అయిన విషయం తెలిసిందే.

# అది ఈ చేతన్ కాదు.. బీసీసీఐ యూటర్న్



అనుమానిత బౌలింగ్ యాక్షన్ కలిగిఉన్నాడంటూ టీమిండియా యువ బౌలర్, ఐపీఎల్‌లో గత సీజన్ వరకూ ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిథ్యం వహించిన చేతన్ సకారియాను బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన బీసీసీఐ..

24 గంటలు ముగియకముందే యూటర్న్ తీసుకుంది. చేతన్ సకారియా అనుమానిత బౌలింగ్ యాక్షన్ జాబితాలో సకారియా లేదని, సమాచార లోపం వల్ల ఇలా జరిగిందని వివరణ ఇచ్చింది. బీసీసీఐ జాబితాలో చేర్చింది కర్నాటక బౌలర్‌ను అని సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జయదేవ్ షా తెలిపారు. ఇదే విషయమై జయదేవ్ షా మాట్లాడుతూ.. 'సమాచార లోపం వల్ల ఇలా జరిగింది. అనుమానిత యాక్షన్ కలిగి ఉన్న బౌలర్ల జాబితాలో చేతన్ లేడు. అది కర్నాటకకు చెందిన మరో బౌలర్. ఇదే విషయాన్ని మేం ఐపీఎల్ ఫ్రాంచైజీలకు అందజేశాం..' అని అన్నారు. సకారియా ఇప్పటివరకూ ఐపీఎల్‌లో 19 మ్యాచ్‌లు ఆడి 20 వికెట్లు పడగొట్టాడు. భారత జట్టు తరఫున ఒక వన్డే, రెండు టీ20లు ఆడాడు. చేతన్ సకారియాను ఈ ఏడాది రిటెన్షన్ ప్రక్రియలో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని వేలానికి వదిలేసింది. అతడు త్వరలో దుబాయ్ వేదికగా ఈనెల 19న జరగాల్సి ఉన్న ఐపీఎల్ వేలంలో రూ. 50 లక్షల బేస్ ప్రైస్‌తో తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. బీసీసీఐ శుక్రవారం విడుదల చేసిన జాబితాలో తనుష్ కోటియన్ (ముంబై), రోహన్ కన్నుమ్మల్ (కేరళ), చిరాగ్ గాంధీ (గుజరాత్), సౌరభ్ దూబె (విదర్భ), అర్పిత్ గులేరియా (హిమాచల్ ప్రదేశ్)లు ఉన్నారు. వీరి బౌలింగ్ యాక్షన్‌పై అనుమానాలు ఉన్నా బౌలింగ్ చేయకుండా నిషేధం విధించలేదు.

# తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ ఆలౌట్..

## భారీ ఆధిక్యంలో ఆస్ట్రేలియా




ఆస్ట్రేలియాతో జరుగుతున్న మొదటి టెస్టులో పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. రెండో రోజు అద్భుతంగా పోరాడిన పాక్ బ్యాటర్లు మూడో రోజు మూడో సెషన్‌లోనే చేతులెత్తేశారు. స్టార్ స్పిన్నర్ నాథన్ లియాన్, స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్ చెలరేగడంతో పాక్ 271 పరుగులకే ఆలౌటయ్యింది. దాంతో, ఆతిథ్య జట్టుకు 216 పరుగుల ఆధిక్యం లభించింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియాకు పెద్ద షాక్ తగిలింది.

తొలి ఇన్నింగ్స్‌లో భారీ శతకం బాదిన ఓపెనర్ డేవిడ్ వార్నర్(0) రెండో ఓవర్లోనే డకౌట్ అయ్యాడు. కుర్రం షహజాద్ బౌలింగ్‌లో ఇమామ్ ఉల్ హక్ క్యాచ్ పట్టడంతో వార్నర్ వెనుదిరిగాడు. మరో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబూషేన్ క్రీజులో ఉన్నారు. పెర్త్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తొలుత 487 పరుగులు చేసింది. ఓపెనర్ వార్నర్(180), షాన్ మార్ష్(90) ధనాధన్ ఆడడంతో కొండంత స్కోర్ చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన పాకిస్థాన్ తొలి ఇన్నింగ్స్‌లో దీటుగా బదులిచ్చింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండు వికెట్లు కోల్పోయి 132 పరుగులు చేసింది. కానీ, మూడోరోజు రెండు సెషన్లలోనే పాకిస్థాన్ మూడోరోజు చాపచుట్టేసింది. అబ్దుల్లా షఫీఖ్ (42), ఇమామ్ ఉలమ్ (62) మాత్రమే రాణించారు. ఆ తర్వాత వచ్చిన వాళ్లు తక్కువకే ఔటయ్యారు. చివర్లో అగా సల్మాన్(28 నాటౌట్), అమీర్ జమాల్ (10) పోరాడడంతో పాక్ 271 రన్స్ చేయగలిగింది.

# వింబుల్డన్ విజేతకు ఏటీపీ అవార్డు



### అరుదైన క్లబ్‌లో స్పెయిన్ యువకెరటం

రెండో సీడ్ కార్లోస్ అల్కరాజ్ ప్రతిష్ఠాత్మక ఏటీపీ అవార్డు గెలుచుకున్నాడు. ఈ ఏడాది అద్భుతంగా రాణించిందుకు స్టెఫాన్ ఎడ్బెర్గ్ స్పోర్ట్స్‌మన్‌షిప్ అవార్డు అందుకొని అరుదైన క్లబ్‌లో చేరాడు. జన్నిక్ సిన్నర్, హుబర్ట్ హుర్కాజ్, గ్రిగర్ దిమిత్రోవ్‌లను వెనక్కి నెట్టి మరీ విజేతగా నిలిచాడు. తద్వారా ఈ అవార్డు గెలిచిన నాలుగో స్పెయిన్ ఆటగాడిగా అల్కరాజ్ గుర్తింపు సాధించాడు.

అల్కరాజ్ కంటే ముందు జోస్ హిఘెరాస్, అలెక్స్ కొర్రెట్జా, రఫెల్ నాదల్ మాత్రమే స్టెఫాన్ ఎడ్బెర్గ్ స్పోర్ట్స్‌మన్‌షిప్ అవార్డు అందుకున్నారు. వీళ్లలో నాదల్ ఒక్కడే రికార్డు స్థాయిలో ఐదుసార్లు ఈ అవార్డును ముద్దాడాడు. రఫా 2010, 2018, 2019, 2020, 2021లో స్టెఫాన్ ఎడ్బెర్గ్ స్పోర్ట్స్‌మన్‌షిప్ అవార్డు గెలుచుకున్నాడు. కార్లోస్ అల్కరాజ్ 'స్టెఫాన్ ఎడ్బెర్గ్ స్పోర్ట్స్‌మన్‌షిప్ అవార్డు గెలిచినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. నా సమకాలీనులతో పోటీపడి అవార్డు దక్కించుకున్నందుకు ఎంతో గర్వంగా అనిపిస్తోంది. ఇది నాకు చాలా విలువైనది. ఈ సందర్భంగా అందరికీ ధన్యవాదాలు చెప్తున్నా' అని అల్కరాజ్ తెలిపాడు. అల్కరాజ్, నొవాక్ జకోవిచ్ ఈ ఏడాది అల్కరాజ్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఆరు టైటిళ్లు గెలవడమే కాకుండా వరల్డ్ నంబర్ 1 ర్యాంకుకు ఎగబాకాడు. ఫ్రెంచ్ ఓ చేతిలో కంగుతిన్న అల్కరాజ్.. వింబుల్డన్ ఫైనల్లో జకోను మట్టికరిపించాడు. అయితే.. యూఎస్ ఓపెన్‌లో ఓటమితో అతడు రెండో ర్యాంక్‌కు పడిపోయాడు. 2023 ఏడాదిని విజయవంతంగా ముగించిన ఈ యంగ్‌స్టర్ వచ్చే ఏడాదిని విజయంతో ఆరంభించాలనే కసితో ఉన్నాడు. అందులో భాగంగా అల్కరాజ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నాడు.

# ఫలించిన సిరాజ్ నిరీక్షణ..



### భావోద్వేగానికి లోనైన స్పీడ్‌స్టర్

వన్డే వరల్డ్ కప్‌లో బెస్ట్ ఫీల్డర్ మెడల్ అవార్డు తో జట్టులో ఉత్సాహాన్ని నింపిన భారత మేనేజ్‌మెంట్ అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. దక్షిణాఫ్రికా పర్యటనలో ఆ అవార్డును 'ఇంప్యాక్ట్ ఫీల్డర్' మెడల్ పేరుతో అందిస్తోంది. ఈసారి భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ ఈ అవార్డు గెలుచుకున్నాడు. దక్షిణాఫ్రికాతో మూడో టీ20 మ్యాచ్ అనంతరం ఇంప్యాక్ట్ ప్లేయర్ మెడల్ అందుకున్న ఈ స్పీడ్‌స్టర్ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనయ్యాడు. 'వరల్డ్ కప్ నుంచి ఈ అవార్డు కోసం ఎదురుచూశానని, ఎట్టకేలకు ఈ అవార్డును సొంతం చేసుకున్నా. ఈరోజుతో నేను నేర్చుకున్న పాఠం ఏంటంటే..? ఎప్పుడు కూడా నమ్మకం కోల్పోవద్దు' అని సిరాజ్ తెలిపాడు. అతడి మెడల్ గెలుచుకున్న వీడియోను బీసీసీఐ విడుదల చేసింది. సిరీస్ డిసైడర్ అయిన మూడో టీ20 మ్యాచ్‌లో సిరాజ్ అద్భుత ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. ప్రమాదకరమైన రీజా హెండ్రిక్స్(8) ను ఈ స్పీడ్‌స్టర్ మెరుపు ఫీల్డింగ్‌తో రనౌట్ చేశాడు. దాంతో, సఫారీ జట్టు రెండో వికెట్ కోల్పోయింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా నిర్దేశించిన 201 పరుగలు ఛేదనలో దక్షిణాఫ్రికాను కుల్దీప్ యాదవ్ దెబ్బకొట్టాడు. ఈ చైనామన్ స్పిన్నర్ ఐదు వికెట్లు పడగొట్టడంతో మర్క్‌రమ్ సేన 95 పరుగులకే కుప్పకూలింది. 106 రన్స్ తేడాతో గెలిచిన భారత్ సిరీస్‌ను సమం చేసింది.

# శ్రేయస్ వన్డేలైనా ఆడతాడా..?



దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న భారత జట్టు ఒక ఫార్మాట్ సిరీస్‌ను పూర్తిచేసింది. టీ20 సిరీస్ ముగియడంతో ఆదివారం నుంచి వన్డే సిరీస్ మొదలుకావాల్సి ఉంది.


అయితే మూడు ఫార్మాట్ల టీమ్‌లలోనూ ఎంపికైన టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ మాత్రం పొట్టి ఫార్మాట్‌లో బెంచ్‌కే పరిమితమయ్యాడు. వన్డే సిరీస్‌లో అయినా అయ్యర్‌ను ఆడిస్తారా..? అంటే బీసీసీఐ మాత్రం లేదనే సమాధానం చెబుతున్నది. ఆదివారం జరిగే తొలి వన్డేకు మాత్రమే అయ్యర్ అందుబాటులో ఉంటాడని.. ఆ తర్వాత రెండు మ్యాచ్‌లలో అతడు ఆడడని తేల్చి చెప్పింది.

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా భారత్-సౌతాఫ్రికా మధ్య ఆదివారం జరుగబోయే తొలి వన్డేలో ఆడబోయే అయ్యర్.. తర్వాత అదే దేశంలో ఉన్న టెస్టు జట్టుతో కలుస్తాడు. టెస్టు సిరీస్ ప్రారంభానికి (డిసెంబర్ 26) ముందు భారత సీనియర్లు.. దక్షిణాఫ్రికా-ఏ జట్టుతో కలిసి ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనున్నారు. రోహిత్, విరాట్, అశ్విన్, బుమ్రా వంటి సీనియర్లు ఈ మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. వీళ్లతో పాటు అయ్యర్‌ను కూడా ప్రాక్టీస్ మ్యాచ్ ఆడించాలని బీసీసీఐ భావిస్తోంది.

ఎందుకు..?

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో భాగంగా భారత్ తొలి టెస్టును దక్షిణాఫ్రికాతో ఆడనుంది. గత రెండు డబ్ల్యూటీసీ ఫైనల్స్‌లో భారత్ ఫైనల్ చేరిన విషయం తెలిసిందే. ఈసారి అయినా డబ్ల్యూటీసీ ట్రోఫీని సొంతం చేసుకునేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోంది. మిడిలార్డర్‌లో కీలకమైన అయ్యర్‌ను వన్డేల నుంచి తప్పించి టెస్టు జట్టులో చేర్చడానికి కూడా ఇదే కారణం. ప్రపంచకప్‌కు ముందు వెన్ను గాయం నుంచి కోలుకుని వరల్డ్ కప్‌లో తనదైన బ్యాటింగ్‌తో భారత మిడిలార్డర్‌కు వెన్నెముకలా నిలిచిన అయ్యర్.. టెస్టులలో కూడా కీలకపాత్ర పోషిస్తాడని బీసీసీఐ భావిస్తోంది. మరి అయ్యర్ ఏం చేసేనో!

# రోహిత్ స్థానంలోకి పాండ్యా..




ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు ముంబై ఇండియన్స్ జట్టులో కీలక మార్పు జరిగింది. ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్‌శర్మ ను తప్పిస్తూ ఫ్రాంచైజీ శుక్రవారం అనూహ్య నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.ఈ మధ్యే తిరిగి జట్టులోకి వచ్చిన ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఈ విషయాన్ని తమ అధికారిక సోషల్‌మీడియా సైట్ల ద్వారా అభిమానులతో ముంబై ఇండియన్స్ పంచుకుంది. అయితే ఈ ప్రకటన వెలువడిన గంట వ్యవధిలోనే ముంబై ఇండియన్స్‌కి ఊహించని షాక్ తగిలింది.ముంబై ఇండియన్స్ జట్టు అఫీషియల్ 'ఎక్స్' పేజీని గంటలోపే 4 లక్షల మంది అన్‌ఫాలో చేశారు . దీంతో గంటలోనే పెద్ద సంఖ్యలో ఫాలోవర్స్‌ను టీమ్ కోల్పోయింది. ఏకంగా 5 ఐపీఎల్ టైటిల్స్‌ను అందించిన రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి పక్కన పెట్టడాన్ని కొందరు ముంబై ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఫ్రాంచైజీపై సోషల్‌మీడియాలో అభిమానులు దుమ్మెత్తి పోస్తున్నారు. 'జట్టుకోసం ఎంతో కష్టపడి.. అద్భుతమైన ఫలితాలు అందించిన రోహిత్‌కు మీరు ఇచ్చే గౌరవం ఇదేనా' అంటూ మండిపడుతున్నారు. 'నా గుండె బద్దలైంది. ఏదేమైనప్పటికీ మా కెప్టెన్‌వి నీవే రోహిత్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా రోహిత్ శర్మ 2013 నుంచి ఈ ఏడాది సీజన్ 2023 వరకు ముంబై ఇండియన్స్‌కి కెప్టెన్‌గా వ్యవహరించిన విషయం తెలిసిందే. రికార్డు స్థాయిలో 5 సార్లు టైటిళ్లు గెలిపించారు. ముంబైతో రోహిత్12 ఏండ్ల అనుబంధానికి తాజాగా ముగింపు పడింది. సచిన్ టెండూల్కర్, రికీ పాంటింగ్, హర్భజన్‌సింగ్ లాంటి దిగ్గజాలకు సాధ్యం కాని ముంబైకి టైటిల్ కరువును రోహిత్‌శర్మ వచ్చి రావడంతోనే తీర్చేశాడు. తన అద్భుత నాయకత్వ పటిమతో పదేండ్ల కాలంలో ముంబైకి ఐదు ఐపీఎల్ టైటిళ్లతో పాటు చాంపియన్స్‌లీగ్ విజేతగా నిలిపి ఔరా అనిపించాడు. సుదీర్ఘ ఐపీఎల్ చరిత్రలో ముంబైకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించిన రోహిత్‌ను ఫ్రాంచైజీ పక్కకు తప్పిస్తూ హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పింది. కాగా ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన హార్దిక్ పాండ్యా గత రెండు సీజన్లలో గుజరాత్ టైటాన్స్‌కి కెప్టెన్‌గా వ్యవహరించాడు. తిరిగి వచ్చే సీజన్‌లో ముంబైకి ఆడబోతున్నాడు.

# ప్రపంచ క్రికెట్‌లో ఈ జెర్సీలు చాలా స్పెషల్..




ప్రపంచ క్రికెట్‌లో తమదైన ముద్రవేసిన ఆటగాళ్లు చాలామందే. ఒకరు పరుగుల వరద పారిస్తే.. మరొకరు విధ్వంసక ఇన్నింగ్స్‌లతో పాపులర్ అయ్యారు.

ఇక కొందరేమో కూల్ కెప్టెన్సీతో తమ జట్టును విశ్వవిజేతగా నిలిపారు. తమ ప్రతిభతో ఆటకు వన్నె తేవడంతో పాటు దేశానికి గుర్తింపు తీసుకొచ్చిన ఆ దిగ్గజాలను ఆయా క్రికెట్ బోర్డులు గొప్పగా గౌరవించాయి. ఆ క్రికెటర్ల జెర్సీలను మరొకరికి కేటాయించకుండా వీడ్కోలు పలికాయి.

భారత క్రికెట్ బోర్డు తాజాగా మహేంద్ర సింగ్ ధోనీ ఏడో నంబర్ జెర్సీకి గుడ్ బై చెప్పింది. దాంతో ఈ గౌరవం అందుకున్న రెండో భారత ఆటగాడిగా మహీ భాయ్ రికార్డుల్లోకెక్కాడు. ఇంతకుముందు సచిన్ టెండూల్కర్ 10వ నంబర్ జెర్సీకిబీసీసీఐ గుడ్ బై చెప్పింది. ఇక ప్రపంచ క్రికెట్‌లో ఈ గౌరవం పొందిన ఆటగాళ్లు ఎవరో తెలుసా..?

న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు అత్యధికంగా ఏడుగురు ఆటగాళ్ల జెర్సీలకు వీడ్కోలు పలికింది. స్టార్ స్పిన్నర్ డేనియల్ వెటోరి (11), మాజీ కెప్టెన్ స్టీఫెన్ ఫ్లెమింగ్(7), విధ్వంసక ఓపెనర్ బ్రెండన్ మెక్‌కల్లమ్(42), క్రిస్ హ్యారిస్(5), రాస్ టేలర్(3), నాథన్ అస్ట్లే(9), క్రిస్ క్రెయిన్స్(6) జెర్సీలను న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు పక్కన పెట్టేసింది.

మెక్‌కల్లమ్, డేనియల్ వెటోరి

ఇక ఆస్ట్రేలియా బోర్డు దివంగత ఫిలిప్ హ్యూస్(64) జెర్సీకి ఈ గౌరవం కల్పించింది. బ్యాటింగ్ చేస్తుండగా తలకు బంతి తగిలి హ్యూస్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అతడి మరణాంతరం ఆస్ట్రేలియా బోర్డు 64 నంబర్ జెర్సీకి వీడ్కోలు పలకాలని నిర్ణయం తీసుకుంది. నేపాల్ బోర్డు కూడా స్టార్ ఆటగాడు పరాస్ ఖడ్కా 77వ నంబర్ జెర్సీకి గుడ్ బై చెప్పేసి అతడిని గౌరవించింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**